ANDHRA JYOTI, Vijayawada Regd. No. H 648 ** Telephone 4343

చందా రేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా
మూడు మాసాలకు	రు. 5-20	రు. 5-60
ఆరు మాసాలకు	„ 10-40	„ 11-20
సంవత్సరానికి	„ 20-80	„ 22-40

విడి ప్రతి — 40 పైసలు

ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక

పోస్టు బాక్సు నెం. 154, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు



సంపుటి 7 :: సంచిక 294 | విజయవాడ, ఏప్రిల్ 28, 1967 శుక్రవారం | 6 పేజీలు :: 12 పైసలు

"ధరలను అదుపు చేయడంలో వ్యాపారస్థులు సహకరించాలి"

అఖిలభారత ఉత్పత్తిదారుల మహాసభలో ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ ఉద్బోధ

వ్యవసాయ రంగంలోనికి జాయింట్ స్టాక్ కంపెనీలు దిగడం అధికోత్పత్తికి దోహదకరం కాబోదని వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27—

వివిధ వస్తువుల ధరలను పెంచకుండా వ్యాపారం చేయడం ఆదర్శనీయం. వ్యవహరించాలని ఉపదేశాని, ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయ్ కోరారు

తమకు ఎంతో సౌకర్యం ఏర్పడినా, తాత్కాలికంగా నష్టం కల్గినా వ్యాపార వర్గం సహించాలని, ధరలు పెంచాలని పట్టు పట్టరాదని ఆయన కోరారు

శ్రీ మురార్జీ దేశాయ్ జాయింట్ స్టాక్ వ్యవసాయానికి తమ ప్రాతిపాదికాన్ని వ్యక్తం చేశారు భారతదేశంలో అది అచరణ సాధ్యం కాదన్నారు

అఖిలభారత ఉత్పత్తిదార్ల సంఘం 27వ వార్షిక సభలకు శ్రీ మురార్జీదేశాయ్ ప్రారంభోపన్యాసం చేస్తూ పారిశ్రామికవేత్తలు తమ ఉత్పత్తుల ధరలను పెంచుతామని అనడం లేదనీ ఎప్పుడూ ఎవరో ఒకరు వచ్చి తమ ఉత్పత్తుల ధరలు పెంచుటకు మతి అడుగుతూ ఉంటారని తెలిపారు

వస్తువుల కొరత ఉన్నవుడు సరసమైన ధరలకు వారిని సజావుగా అందించడంలో ఉత్పత్తిదారులు ప్రతినిధులతో సహకరించాలని కోరి అధికలాభాలు ఆర్జించరాదని శ్రీ దేశాయ్ సలహా ఇచ్చారు.

పరుగులు కొరత ఉన్నప్పుడు అధిక లాభాలు ఆర్జించాలనే భావనకు వ్యతిరేకమని ఈ విషయమై తీవ్రంగా ఆలోచించాలని ఆర్థికమంత్రి సలహా ఇచ్చారు

ఆహార ధాన్యాల ఉత్పత్తిని హెచ్చించడానికి జాయింట్ స్టాక్ కంపెనీలను నెలకొల్పి వ్యవసాయాన్ని అభివృద్ధి చేయవలసిందిగా ఈ సంస్థాధ్యక్షులు శ్రీ సోమానిని కోరుతూ సూచనను ప్రస్తావిస్తూ మన దేశంలో జాయింట్ స్టాక్ వ్యవసాయంలో ఉత్పత్తి సాధ్యమని తాను భావించడం లేదన్నారు.

మన దేశంలో ఆరు కోట్ల మంది వ్యవసాయంలో నిమగ్నమైవుండగా, వ్యవసాయోత్పత్తిని హెచ్చించడానికి జాయింట్ స్టాక్ వ్యవసాయం సాధ్యపడదని ఇది వ్యవసాయోత్పత్తి హెచ్చించవలసిన వ్యక్తుల ఎడ్డాలాన్ని ఇవ్వలేదని శ్రీ మురార్జీ అభిప్రాయపడినారు.

చిన్న కమతాల వ్యవసాయంకన్నా భారీ వ్యవసాయం మంచి ఫలితాలు ఇస్తుందని తలంచడం లేదని, రెండవప్రపంచ యుద్ధం ముగిసే తరవరకు జపాన్ వ్యవసాయ ఉత్పత్తులలో స్వయంసమృద్ధం కాలేదని ఉదాహరణ సూచించారు.

రెండవ ప్రపంచయుద్ధంలో జపాన్ ఓడిపోయిన తర్వాత భూమి సీలు చేసిన వ్యవసాయదారులకే ఎంచబడింది. జపాన్‌లో రైతుల సగటున మూడున్నరి ఎకరాల నుంచి తొమ్మిది ఎకరాల భూమి వున్నది అందువల చిన్నతరహా వ్యవసాయం కన్నా భారీ వ్యవసాయం లాభప్రదమని తలవలేదు లేదనీ అయన అభిప్రాయపడినారు.

శ్రీ సోమాని ప్రసంగం

దేశ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పరచుటకు పరిశ్రమల చేతులో ఎక్కువ వనరులు ఉండేలా కార్పొరేట్ ఎన్నుల తగ్గింపు అవసరమని అఖిలభారత ఉత్పత్తిదార్ల సంఘం అధ్యక్షులు శ్రీ ఎం. డి. సోమాని నేడు కోరారు

ఆధునిక ఉత్పత్తి పద్ధతుల ద్వారా వ్యవసాయ ఉత్పత్తులను హెచ్చించడానికై జాయింట్ స్టాక్ వ్యవసాయానికి ప్రభుత్వం ప్రోత్సాహమివ్వాలని సోమాని అన్నారు.

అఖిల భారత ఉత్పత్తిదార్ల మహాసభ 27వ వార్షిక సభలకు అధ్యక్షత వహిస్తూ శ్రీ సోమాని పై మాదిరి చేశారు. ఈ సభ

(మిగతా 4వ పేజీలో)

గురా ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి దుర్యోధనం

ఆచార్య కృపలాని ఆరోపణ

భోపాల్, ఏప్రిల్ 27 — కాంగ్రెసు అభ్యర్థి గెలిపించడానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని విచ్చలవిడిగా ఉపయోగిస్తున్నట్లు ఆచార్య కృపలాని నేడొక ప్రకటనలో ఆరోపించారు. కృపలాని గునా లోక సభ స్థానానికి జరుగుతున్న పోటీలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీమతి సుభద్రాజోషితో ముఖాముఖి పోటీ చేస్తున్నారు.

గోదుమలు ఎక్కువగా కావాలని ప్రజలు అధికారులను అడిగినప్పుడు గ్వాలియర్ రాజమాతకు ఓటు చేయాలని కనుక అమెనే అడగండి వారు చదువుతున్నారని ఆచార్య కృపలాని పేర్కొంటారు.

గునా నుంచి నేనిచ్చిన ఈ ప్రకటనలో అనుచిత ఈ మధ్య శ్రీమతి జోషి కాకు ప్రమాదానికి లోనవడం దురదృష్టకరమని వివరించారు

శ్రీ చాగ్లా ఆహ్వానానికి ఇరాన్ రాజు అంగీకారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27— అనుకూల సమయంలో భారతదేశాన్ని సందర్శించడానికి ఇరాన్ రాజు రాజీ అంగీకరించారు భారతదేశానికి రావలసినదిగా వీరిని విదేశాంగమంత్రి శ్రీ చాగ్లా ఆహ్వానించారు

సోవియెట్ జీవితంపై స్వెట్లానా విరక్తికి కారణం

బ్రజేష్‌సింగ్‌తో తన వివాహం పట్ల క్రెమ్లిన్ వైఖరేనని స్టాలిన్ కుమార్తె వెల్లడి

న్యూయార్క్, ఏప్రిల్ 27—

సోవియెట్ జీవిత విధానంలో తాను పూర్తిగా తెగతెంపులు చేసుకోడానికి బ్రిజేష్ సింగ్‌తో తన వివాహానికి సంబంధించి సోవియెట్ ప్రభుత్వం, కమ్యూనిస్టు పార్టీలు అవలంబించిన వైఖరే కారణమని స్వెట్లానా స్టాలిన్ ప్రచండమంగా నిన్న ఇక్కడ జరిపిన పత్రికా గోష్ఠిలో తెలియజేసింది

స్వెట్లానా స్టాలిన్ గత వారం అమెరికా వచ్చింది 42 సంవత్సరాల వయస్సుగల ఈమె ఈ సంవత్సరం అక్టోబర్‌లో తన జీవిత చరిత్రను ప్రకటిస్తుంది ఎత్తికా గోష్ఠిలో వచ్చిన ప్రశ్నలన్నింటికీ ఆమె దక్కన్ ఇంగ్లీషులో సునాయాసంగా సమాధానం చెప్పింది. ఈ పత్రికా గోష్ఠిని అమెరికా అంగీకారం చేసి జిన్‌లో ప్రసారం చేశారు.

గోష్ఠి ప్రారంభం కావడానికి ముందు ఈ ప్రశ్న లన్నిటినీ వ్రాత పూర్వకంగా అందజేయడం జరిగినది. వాటిని ఆమె న్యాయ సలహాదారు చదివారు వాటికి సమాధానం ఇవ్వడానికి ఆమె సంకోచించలేదు పైగా మీ తండ్రి భావాలను గురించి మీ అభిప్రాయమేమిటనే ప్రశ్నలాంటి కొన్ని కష్టమైన ప్రశ్నలకు కూడా ఆమె చాలా కూలమయిన సమాధానాలు చెప్పింది

సోవియెట్ జీవిత విధానంతో మీ తెగతెంపులకు అన్నిటికంటె ప్రబలమయిన కారణమేమిటనే ప్రశ్నకు సమాధానంగా "మా పెద్దలు వంటివంటి సోవియెట్ ప్రభుత్వం, కమ్యూనిస్టుపార్టీ అవలంబించిన దృక్పథమేనని" స్వెట్లానా అన్నారు.

"ఆ పైఖరి చాలా అసహ్యకరమైనదిగా విదేశీయులతో పెండ్లి చేసుకోడాన్ని పట్టబద్ధంగా అంగీకరించిన దేశంలో నాలాంటి వ్యక్తి వివాహానికి ప్రభుత్వం, పార్టీ అంగీకరించకపోవడం నాకు బోధపడడం లేదని ఆమె అన్నారు.

"ఇంతలో శ్రీ బ్రిజేష్ సింగ్ చనిపోవడం జరిగింది. అప్పటి వరకు నేను సహించినకొన్ని విషయాలు ఆయన మరణంతో అసహ్యకరంగా తయారైనాయి" అని స్వెట్లానా అన్నారు.

తరువాత మరొక ప్రశ్నకు సమాధానంగా మిగతా పౌరులతో పోల్చుకున్నప్పుడు తన స్థితి బాగానే వున్నదని, కాని బ్రిజేష్ సింగ్ భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యుడైనప్పటికీ అయనతో తన వివాహానికి అనుమతించబడ లేదని ఆమె అన్నారు.

తాను సోవియెట్ యూనియన్‌ను విడిచి పెట్టడానికి కారణం తన భర్త చనిపోయిందేనని ఆమె అన్నారు. నేను అయన్ని ప్రేమించాను, గౌరవించాను, తాదాత్మ్యం చెందాను. కాని సోవియెట్ యూనియన్‌లో పౌరసత్వ హక్కులకు అయన వంచితుడు కాబడినప్పుడు అది తన ఇద్దరి మీద విపరీత ప్రభావాన్ని కలుగజేసిందని స్వెట్లానా అన్నారు. అయన మరణానంతరం తనకు పూర్తి మార్పు వచ్చినట్టు తాను భావించానని. అప్పటివరకు నేనో ఒకరకంగా సర్దుకుపోయిన్న పరిస్థితులు అసహ్యకరంగా తయారయ్యాయని స్వెట్లానా అన్నారు.

"కమ్యూనిజం - భగవంతుడు" సహజీవనం చేయగలరా అనే ప్రశ్నకు సమాధానంగా వర్గపోరాటం, పేదరిక జీవితంతో చెట్టుపట్టాలు పట్టుకొని పోతాయనే దాంట్లో తనకు విశ్వాసంలేదని ఆమె అన్నారు.

"తన తండ్రి మరణం సాధారణ పరిస్థితులలోనే జరిగినట్టు ఆమె చెప్పారు. ఆయన నమ్మకాలన్నీ అయన రచించిన గ్రంథాలలోనే ఉన్నాయని. తాను వాటిని ఎందుకు వ్యాఖ్యానించాలని ఆమె ప్రశ్నించారు.

"అమెరికా ప్రజల విశాలహృదయానికి వారి ప్రజాస్వామిక స్వాతంత్ర్యాలకు తాను ముగ్ధురాలైనట్టు స్వెట్లానా చెప్పారు. అయినప్పటికీ మీ జీవితం ఎలా గడుపుతారో నేను చూడదలచా"నని ఆమె అన్నారు.

తన జీవిత చరిత్ర ప్రాతప్రతిని రెండు సంవత్సరాలక్రితం రహస్యంగా సోవియెట్ యూనియన్ నుంచి బయటకు పంపించానని, 1966 డిసెంబర్‌లో తాను ఇండియా వచ్చినప్పుడు అది తనకు అప్పగింపబడిందని ఆమె అన్నారు.

దాన్ని సోవియెట్ యూనియన్ నుంచి ఎవరు బయటకు తీసుకొనివచ్చారు అనే ప్రశ్నకు సమాధానంగా ఆమె అవ్యక్తి పేరు చెప్పకుండా "ఒక భారతీయ మిత్రుడు" అని మాత్రం చెప్పింది.

కమ్యూనిజం మీద వ్యతిరేక ప్రచారం చేయాలనే ఉద్దేశ్యం తనకు లేదని, అయితే అణ్వస్త్రాలు, గ్రహాంతరయానం జరిగే 20వ శతాబ్దంలో వాటిని మూఢనమ్మకాలకు తావులేదని స్వెట్లానా నాలిన్ అన్నారు

తన తండ్రి నియంతృత్వాన్ని గురించి అడిగినప్రశ్నకు సమాధానంగా తాను నియంతృత్వాన్ని అసహ్యించుకుంటానని, అయితే మొత్తం పార్టీ, ఇతర నాయకులు ఇందిగా ఆ నియంతృత్వానికి తన తండ్రి ఒక్కడే బాధ్యుడనే విషయాన్ని తాను అంగీకరించనని ఆమె అన్నారు. అందుకు సంబంధించిన వారంతా ఆ నియంతృత్వానికి బాధ్యులేనని స్వెట్లానా స్టాలిన్ అన్నారు.

చైనా చింఘాయ్ రాష్ట్రంలో సైనిక విప్లవం

ఘర్షణలలో వందలాదిగా ప్రజల మరణం

హాంకాంగ్, ఏప్రిల్ 27— పీకింగ్ నుంచి వచ్చినవారు అందుతున్న వార్తలను బట్టి చింఘాయ్ రాష్ట్రంలో సైనిక విప్లవం జరిగినట్టు, ప్రత్యేక రాష్ట్రమైన కాన్సులో రెడ్ గార్డులకు, చైనా సైన్యానికి సంఘర్షణ జరిగినట్టు తెలుస్తున్నది

ఈ నెల ఏప్రిల్ 18న లాంచౌలో యుద్ధం జరిగినట్టు వందలాదిగా ప్రజలు చనిపోయారు, గాయపడడం జరిగిందని ఈ సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

ఈశాన్య చైనా ప్రాంతంలో ప్రధాన కార్యదర్శి అయిన సుంగ్‌జన్ లీయుంగ్‌సు రెడ్ గార్డులు మొన, తీవ్రంగా విమర్శించారని, జపాను లేఖకుల ద్వారా తెలియవచ్చింది. ఈశాన్యమైన మంచూరియా రాష్ట్ర హీంగియాంగ్‌ను హస్తగతం చేసుకోవడంలో మావ్ సేటుంగ్ అనుయాయులకు ఈయన బాగా సహాయపడినని తెలుస్తున్నది.

హైఫాంగ్ పెట్రోలు గిడ్డంగులపై బాంబుల వర్షం

అమెరికా నౌకా యుద్ధ విమానాల చర్య

సైగాన్, ఏప్రిల్ 27— అమెరికా నౌకాదళానికి చెందిన యుద్ధ విమానాలు హైఫాంగ్ పెట్రోలు గిడ్డంగులపై బాంబులు కురిపించినట్టు అమెరికా సైనికాధికారి ఒకరు నేడు తెలియజేశారు.

రాజస్థాన్ శాసనసభ సమావేశం

జైపూర్ ఏప్రిల్ 27— మే 29 తేదీ ఉదయం 11 గంటలకు రాజస్థాన్ శాసన సభ సమావేశాన్ని ఏర్పరుస్తూ రాష్ట్ర గవర్నర్ ఉత్తర్వు చేశారు.

చండీఘర్ సమస్యపై ప్రధాని మధ్యవర్తిత్వం

హరియానా సంయుక్తదళ్ తిరస్కృతి

చండీఘర్, ఏప్రిల్ 27

చండీఘర్ సమస్యపై ప్రధాని ఇందిరాగాంధి మధ్యవర్తిత్వాన్ని హరియానా సంయుక్తదళ్ (యునైటెడ్ ఫ్రంట్) సర్వసత్యాగ్రహ సమావేశం నిరాకరించింది.

హరియానా, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్‌ల మధ్య గల పరిహద్దు సమస్యలను పరిష్కరించడానికి, హరియానాకు న్యాయం చేకూర్చడానికి ఒక సంఘాన్ని నియమించాలని కూడా ఈ సమావేశం జ్ఞప్తిచేసింది.

ముఖ్యమంత్రి రావు బీరేంద్రసింగ్ అధ్యక్షత వహించిన ఈ సమావేశం నేటి ఉదయం 1.30 గంటలకు వరకు జరిగింది. యునైటెడ్ ఫ్రంట్‌లో కల 49 మంది శాసనసభ్యులు సమావేశానికి హాజరయ్యారు.

చండీఘర్ సమస్యపై మధ్యవర్తిత్వానికి మాజీ కాంగ్రెసు ముఖ్యమంత్రి శ్రీ బి. డి. శర్మ ఇచ్చిన అంగీకారాన్ని నిరాకరించవలసిందిగా ఈ సమావేశం ఫ్రంట్ ప్రభుత్వానికి అధికారమిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించింది

వియత్నాం పరిహద్దు రేఖపొడవునా సైనిక ఉపసంహరణ

అమెరికా ప్రతిపాదనపై చెన్ యీ విమర్శ

పీకింగ్, ఏప్రిల్ 27 — ఉత్తర, దక్షిణ వియత్నాంలను వేరుచేసే నిస్సైనిక మండలం ఇరువైపులా పది మైళ్ళమేరకు ఉపయోగాలను సైన్యాలను ఉపసంహరించుకోవాలని అమెరికా చేసిన ప్రతిపాదనను "మోసంతో కూడినది"గా అభివర్ణించి చైనా త్రోసిపుచ్చింది.

చైనా ఉపప్రధాన మంత్రి చెన్ యీ మాట్లాడుతూ ఉత్తర, దక్షిణ వియత్నాంను విడితీసే పరిహద్దు రేఖను అమెరికావారు ఎప్పుడో ఉల్లంఘించారని అన్నారు.

టాంజానియా జాతీయ దినోత్సవ సందర్భంలో మాట్లాడుతూ ఉత్తర వియత్నాం ప్రజలకు, దక్షిణ వియత్నాం సోదరులకు సహాయం చేసే పూర్తి హక్కు వున్నట్టు చెన్ యీ అన్నారు.

అమెరికా ప్రతిపాదనలను ఉత్తర వియత్నాం, వియత్కాంగ్‌వారు ఈ వేళ ప్రారంభంలో త్రోసివుచ్చారు.

వియత్నాంలో యుద్ధ విస్తరణవల్ల అమెరికా సత్వరంగా నాశనంకాగలదని ఆయన అన్నారు. వియత్నాం ప్రజల పోరాటానికి తమ దేశం పూర్తిగా సహాయం చేయగలదని చెన్ యీ ఉన్నారు.

కేరళ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ బి. విల్లింగన్ తన శాఖలో అవినీతి గురించి గట్టి చర్యలు తీసుకొనగలనని ప్రకటించినట్టు ఆకాశవాణి వార్త.

మలేసియానుంచి బ్రిటిష్ సేనల ఉపసంహరణ

అనుకున్నదానికంటే ముందే జరగవచ్చు

కౌలాలంపూర్, ఏప్రిల్ 27—

మలేసియా, సింగపూర్‌లలోనున్న తమ సైన్యాలను మొదట్లో అనుకున్నదానికంటే తొందరగా తగ్గించనున్నట్టు బ్రిటన్ లాంఛనప్రాయంగా మలేసియాకు తెలియజేసింది.

పరస్పర రక్షణ ఒప్పందం క్రింద తాను వాగ్దానంచేసిన ప్రకారం మలేసియా రక్షణ బాధ్యతను ఇక ముందు కూడా తాను స్వీకరించనున్నట్టు ఈ సందర్భంలో బ్రిటన్ తెలియజేసింది.

మలేసియా ఉపప్రధాన మంత్రి శ్రీ టున్ అబ్దుల్ రజాక్ నిన్న తనను కలుసుకొని సంప్రతింపులు జరిపిన సందర్భంలో బ్రిటిష్ రక్షణ మంత్రి డెనిస్ హీలే తమ ప్రభుత్వ నిర్ణయాన్ని అయనకు తెలియ జేశారు

తరువాత పత్రికలవారితో మాట్లాడుతూ హీలేతో తాను జరిపిన సంప్రతింపులు తనకు సంతృప్తి కలిగించినట్టు శ్రీ టున్ రజాక్ చెప్పారు. ఆర్థికంగా బ్రిటన్ ఎదుర్కొంటున్న పరిస్థితులను తాము అర్థం చేసుకున్నట్టు శ్రీ రజాక్ చెప్పారు.

పాకిస్తాన్‌కు ఇరాన్ ఆయుధ సహాయం

ఇకముందు చేయబోయని టెహరాన్ హామీ నిచ్చినట్టు శ్రీ చాగ్లా వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27—

పాకిస్తాన్‌కు తాను ఏ విధమైన సైనిక సహాయం చేయబోనని, ఇండియాపై ప్రయోగించే అవకాశంగల ఆయుధాలను, ఆయుధ సామగ్రిని సరఫరా చేయబోనని ఇరాన్ ప్రభుత్వం తనకు హామీ నిచ్చినట్టు, విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ చాగ్లా నేడు వెల్లడించారు.

శ్రీ చాగ్లా జిన్నా వెడుతూ, ఇరాన్, కువైట్ దేశాలు పర్యటించారు. తన పర్యటన నుంచి ఆయన నేడు న్యూఢిల్లీ తిరిగి వచ్చారు.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య "దురదృష్టకరమైన" పోరాటమేదైనా సంభవిస్తే, ఇరాన్ పాకిస్తాన్‌కు సైనికంగా సహాయపడగలదని మనం భయపడనవసరం లేదని కూడా ఇరాన్ హామీ నిచ్చినట్టు ఆయన వివరించారు.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య స్నేహ సంబంధాలు నెలకొనాలని, 1965 సెప్టెంబర్‌లో జరిగినట్టు ఈ రెండు దేశాలమధ్య ఏ విధమైన సాయుధ సంఘర్షణ జరగకూడదని ఇరాన్ సహృదయంతో అభిలషిస్తున్నట్టు శ్రీ చాగ్లా చెప్పారు.

ఇరాన్ నుంచి పాకిస్తాన్‌కు బదిలీచేయబడిన కాబర్ జెట్ విమానాలలో అధికభాగం తిరిగి ఇరాన్‌కు ఇచ్చివేసినట్టు ఇరాన్ ప్రభుత్వం స్పష్టంగా పేర్కొన్నదని చాగ్లా చెప్పారు.

తన ఇరాన్ పర్యటన వల్ల ఉభయ దేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య, సాంస్కృతిక సహకారం అభివృద్ధి చెందగలదని తాను ఆశిస్తున్నట్టు శ్రీ చాగ్లా తెలియజేశారు.

అనేక అంతర్జాతీయ సమస్యలపై కువైట్‌తో ఏకాభిప్రాయం కుదిరినట్టు శ్రీ చాగ్లా వివరించారు.

పడవ మునిగి 15 మంది యాత్రికుల దుర్మరణం

వారణాసి, ఏప్రిల్ 27—గత అదివారం ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఘాజీపూర్ జిల్లాలో దశేరిఘాట్ వద్ద గంగానదిలో ఒక పడవ తలక్రిందులై అందులోని 15 మంది యాత్రికులు దుర్మరణం పాలయ్యారు. వీరిలో స్త్రీలు, పిల్లలు కూడా వున్నారు.

ఇంతవరకు 14 శవాలు దొరికినట్టు, ఒక సంవత్సరం వయస్సుగల ఒక పసిబిడ్డ మృతదేహం ఇంకా కనపడలేదని నేడు ఇక్కడకు చేరిన ఒక సమాచారం ద్వారా తెలుస్తున్నది.

దశేరి దేవతను దర్శించడానికి వెళ్ళే యాత్రికులను నాటు పడవలో తీసుకొని వెడుతున్నారు. ఈ పడవ తుఫానులో చిక్కుకొన్నదట.

నా పేరు విజయేంద్ర భూపతి

మా అన్నగారు భల్లాణ చక్రవర్తి - రాజేంద్ర భూపతులు. వారు చాల మంచివారే - ధర్మాత్ములే! నన్ను కన్నబిడ్డలా చూచేవారే! కాని నే నేమిటి? ఎంత కాలం జీవించినా, రాజసోదరుణ్ణేకాని, రాజును కాజాలను కదా! సింహాసన పదిష్ఠించలేని రాచజన్మ వ్యర్థం! అందుకే బ్రతుకును భోగమయం చేసుకున్నాను. అంతా విషయలోలు డన్నారు. కాని మా అన్నగారు మాత్రం, నా మనసును గ్రహించి సర్వం సహాధికారాన్ని నాకు కట్టబెట్టారు. కాని నేనేం చేశాను? ఏం చేశాను? వారి మంచితనాన్ని దుర్వినియోగం చేశాను. ఫలితం సర్వం నాశనం.

ఇరవై సంవత్సరాల తర్వాత, మళ్ళీ నా జీవితానికి ఒక వెలుగు నా బ్రతుకు ఒక ప్రయోజనము ఎలా సిద్ధించాయో!

మంచికి మించిన మానవధర్మం లేదని ఎలుగెత్తి చాటే రమణీయ గాథ—

విశ్వశాంతి వారి

కరుణామయి

దర్శకత్వం C.S.రావు, B.A.(Hons) సంగీతం—K.V.మహాదేవన్ నిర్మాత U.విశ్వేశ్వరరావు, B.Sc.

చూచి తెలుసుకోండి!

మోడర్న్ రిలీజ్

1967 ఏప్రిల్ 28 శుక్రవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
చైత్ర బహుళ చవితి
చవితి: ఉ॥ 9-49 మూల: రా॥ 2-11
వర్జ్యం: ఉ॥ 10-44 నుంచి 12-17 వరకు
రా॥ 12-38 నుంచి 2-11 వరకు

1967 ఏప్రిల్ 29 శనివారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
చైత్ర బహుళ షష్ఠి
షష్ఠి: తె॥ 3-37 పూర్వాషాఢ రా॥ 2-07
వర్జ్యం: సా॥ 11-47 నుంచి 1-23 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

భాషా విధానం

మన విద్యారంగంలో ఇటీవల కొలది సంవత్సరాలుగా ఏర్పడినంత అవ్యవస్థ ఇదివరకెన్నడు లేదు దీనికి ఒక ముఖ్య కారణం—చీటికిమాటికి విద్యావిధానాన్ని మార్చివేయడం.

నేడున్న పద్ధతి రేపు వుంటుందని నమ్మకం లేదు నిన్న ఒక విద్యా మంత్రి నిర్ణయించిన విధానాన్ని నేడు మరొక విద్యామంత్రి మార్చివేయడని హామీ లేదు ఒక కమిటీ లేదా కమిషన్ కొన్ని సంవత్సరాలు శ్రమించి తయారుచేసిన నివేదికను మరొక కమిటీ లేదా కమిషన్ బుట్టదాఖలు చేయదని భావించడానికి వీలులేదు

విద్యారంగంలో అన్నీ సమస్యలే. సందేహాలే. విద్యార్థులు ఎన్ని భాషలు నేర్చుకోవాలి? దేశంలో హిందీ స్థానం ఏమిటి? ఇంగ్లీషు భవితవ్యం ఏమిటి? సెకండరీ విద్యా కాలపరిమితి ఎన్నేళ్ళు? ఏ ఒక్క ప్రశ్నను తీసుకున్నా ఇదమిత్థమైన విధానం లేదు. ఇంత అవ్యవస్థలో మన విద్యా ప్రమాణాలు పడిపోవడంలో, విద్యారంగంలోనికి రాజకీయాలు ప్రవేశించడంలో, విద్యార్థులలో క్రమశిక్షణ సయితం సన్నగిలడంలో ఆశ్చర్యం ఏముంది?

జాతీయ సమైక్యం ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకుని, నాన్-హిందీ ప్రాంతాలవారి ప్రయోజనాలను రక్షించడం అవసరమని గుర్తించి త్రిభాషా సూత్రాన్ని కేంద్ర ప్రభుత్వమేమి, రాష్ట్ర ప్రభుత్వాలేమి ఆమోదించడం జరిగింది విద్యారంగంపై బృహత్తర నివేదికను రూపొందించిన ఎడ్యుకేషన్ కమిషన్ ఆ సూత్రాన్ని సిఫారసు చేయడం జరిగింది. క్రిందటి కేంద్ర ప్రభుత్వంలో విద్యామంత్రిగా పనిచేసిన శ్రీ ఎం. సి. దాగా ఆ సూత్రం అమలు అత్యవసరమని పెక్కుసార్లు ఉద్ఘాటించడం జరిగింది. ఇన్ని జరిగిన తర్వాత కొత్త విద్యామంత్రి డాక్టర్ త్రిగుణ సేన్ దాన్ని త్రోసిపుచ్చారు ఎడ్యుకేషన్ కమిషన్ సిఫారసుల పరిశీలనకు నియుక్తమైన పార్లమెంటరీ కమిటీ ఇప్పుడు డాక్టర్ త్రిగుణ సేన్ వాదాన్ని సమర్థిస్తూ తీర్మానించింది.

దీని ప్రకారం సెకండరీ దశ మొదటి సంవత్సరాలలో మాతృభాషను, తరువాత సంవత్సరాలలో రాజ్యాంగం గుర్తించిన ఏ భారతీయ భాషనుగాని, ఇంగ్లీషునుగాని మరే ఇతర భాషనుగాని విద్యార్థులు నేర్చుకొనాలి అంటే త్రిభాషా సూత్రం స్థానంలో ద్విభాషా పథకాన్ని అమలుచేయాలని పార్లమెంటరీ కమిటీ సిఫారసు చేసినదన్నమాట

ఇది హిందీవారికి ప్రయోజనకరంగా, నాన్-హిందీ భాషలవారికి అన్యాయంగా పరిణమించగల పథకం హిందీవారు మాతృభాషను, మరొక భాషను నేర్చుకుంటే సరిపోతుంది వారికి ఇతర భారతీయ భాషలపట్ల గల ఆసక్తి ఎట్టిదో తెలిసిందే కనుక, ఇంగ్లీషునే అభిమానిస్తారని భావించవచ్చు. పోతే నాన్-హిందీ భాషలవారు మాతృభాషను, అధికార భాషగా హిందీని, ఇంగ్లీషులో హిందీవారికంటె వెనుకబడి వుండకుండా జాగ్రత్త పడడానికేమి, అంతర్జాతీయావసరాలకేమి ఇంగ్లీషును విధిగా అభ్యసించాలి. అంటే హిందీ వారికి మాత్రమే ద్విభాషా సూత్రం, మిగతావారికి త్రిభాషా సూత్రం తప్పవన్నమాట. దీనికి ముఖ్యంగా దాక్షిణాత్యులు అంగీకరిస్తారా?

ఇది సమంజసమైన పద్ధతి కాదని మా అభిప్రాయం త్రిభాషా సూత్రాన్ని ఎంతో ఆలోచించినమీదటే అందరు అంగీకరించడం జరిగింది. దాన్ని ఇప్పుడు తిరగదోడవలసిన అవసరం లేదు హిందీవారు ఇతర భారతీయ భాషల అధ్యయనంపట్ల నిరాదరం చూపిస్తున్నందువల్లనే, వారిని సంతృప్తిపరచడం కోసమే ఈ మార్పును చేయడం జరుగుతున్నదనే ఆరోపణకు ఇప్పుడు ఆస్కారం కలుగుతుంది నాన్-హిందీ భాషలవారు హిందీని అధికార భాషగా అంగీకరించి దాన్ని నేర్చుకొంటుండగా, హిందీవారు మరొక భారతీయ భాషను ఎందుకు నేర్చుకోరాదు? ఇది వారి ఔదార్య సూచకం మాత్రమే కాక, మన జాతీయ సమైక్యానికి సయితం దోహదకరం కాదా?

కేరళ నిర్ణయం

కేరళ చేసిన సాహసం మెచ్చుకోదగింది అది మద్య నిషేధ శాసనాన్ని రద్దు చేసివేసింది

మద్య నిషేధంపట్ల తొలి రోజులలోవలె ఇప్పుడు ఏ రాష్ట్ర ప్రభుత్వానికి పెద్దగా ఉత్సాహంలేదు అయినా, ఇంతకాలంగా తాము సమర్థిస్తూ వచ్చిన శాసనాన్ని ఒక్కసారిగా రద్దు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు ముఖం చెల్లడంలేదు పిల్లికి మెడలో గంట కట్టేదెవరన్న సామెతలో వలె అవి తటాపటాయిస్తున్నాయి. కొన్ని రాష్ట్రాలు మద్య నిషేధాన్ని సడలించడానికి నిశ్చయించడం వరకు మాత్రం వెళ్ళాయి ఈలోగా కేరళ ప్రభుత్వం మద్య నిషేధాన్ని పూర్తిగా రద్దు చేసింది

దీన్ని సాహసంగా ఎందుకు అనవలసి వస్తున్నదంటే మద్యనిషేధ శాసనాన్ని రద్దు చేయడం మద్యపానాన్ని ప్రోత్సహించడంగానే భావించే ఛాందసులు దేశంలో కొందరున్నారు. యథార్థం దీనికి పూర్తిగా విరుద్ధంగా వుంది. మద్యనిషేధం శాసనరూపంలో వుండడంవల్లనే మద్యపాన వ్యసనం విపరీతంగా పెరిగిపోయింది.

శాసనం లేనప్పుడు బహిరంగంగా కొందరు బరితెగించినవారు మాత్రమే మద్యపానానికి అలవాటుపడేవారు ఇప్పుడు చాటుమాటుగా స్త్రీ, పురుష, వృద్ధ, బాల విభేదం లేకుండా పూర్వంకంటె ఎన్నో రెట్లు ఎక్కువమంది ఈ వ్యసనానికి లోబడుతున్నారు రహస్యంగా త్రాగడంలోని ఆకర్షణమాత్రమే కాక, రహస్య పానంవల్ల లభించే రక్షణకూడా ఈ వ్యసనం ఎక్కువ కావడానికి తోడ్పడింది.

మద్యనిషేధంవల్ల మొత్తంపై దేశం బాగుపడలేదు. బాగుపడినవారెవరైనా వుంటే దొంగసారా బట్టీలను పెట్టి చూస్తుండగా లక్షాధికారులై పోయినవారు మాత్రమే నిషేధాన్ని రద్దు చేయరాదని కోరుతున్నవారిలో సర్వోదయ వాదులతోపాటు వీరు కూడా వున్నారని నిస్సందేహంగా భావించవచ్చు.

కాగా, మన మద్యనిషేధపు శాసనాలు పూర్తిగా విఫలమైపోవడానికి కారణం వాటిని అమలు చేయవలసిన ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడమే ప్రభుత్వాలకే చిత్తశుద్ధి లేనప్పుడు వాటి అధికారుల కెక్కడనుంచి వస్తుంది? దీనితో అవినీతి లంచగొండితనం, అక్రమ ధనార్జనం విచ్చలవిడిగా పెరిగిపోయాయి. వీటితో ప్రభుత్వ శాసనాల ధిక్కారం. వాటివల్ల హేళనభావం కూడా పెరిగిపోయాయి.

మద్యనిషేధాన్ని రద్దు చేయడంవల్ల ఎక్సయిజ్ ద్వారా ప్రభుత్వాలకు విశేషాదాయం రాగలదన్న మాట నిజమే కాని, రద్దుకు ఇది ముఖ్యకారణం కారాదు. విచ్చలవిడిగా సారా దుకాణాలను పెట్టనివ్వడం ఒక విధంగా పేదల కష్టార్జితాన్ని దోచుకొనడమే అందుచేత, అదాయ కారణాన్ని చూపి మద్య నిషేధాన్ని రద్దు చేయడం సమంజసం కాదు. తాము చిత్తశుద్ధితో, కట్టుదిట్టంగా అమలు చేయలేకపోయినందువలనే ఆ శాసనాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేయాలి దానివల్ల పెరిగిపోతున్న అవినీతిని అరికట్టడానికే రద్దు చేయాలి రకరకాల పద్ధతులలో తయారవుతున్న దొంగసారాల బెడిదాలు పేదవర్గాల ఆరోగ్యాన్ని కాపాడ్డానికే నిషేధాన్ని రద్దు చేయాలి.

అంతే తప్ప, ప్రస్తుతపు ఆర్థిక క్లిష్ట స్థితిలో ఆదాయాన్ని పెంచుకొనడానికి మరొక మార్గంగా మద్యనిషేధ శాసనాన్ని రద్దు చేయరాదు నిజానికి, ఆదాయం దృష్టిని విడిచిపెట్టి, మద్యం ధరలను ఎక్కువచేయడం ద్వారా, దాన్ని అంత చౌకగా లభించకుండా చేయడం ద్వారా మద్యపానాన్ని నిరుత్సాహపరచడానికి ప్రభుత్వాలు యత్నించాలి

మారిన పరిస్థితులలో రాష్ట్రపతి ఎన్నిక ప్రాధాన్యం

శ్రీ కంచర్ల రామశేషగిరిరావు

నిన్నటి వంచికలో రాజ్యాంగంలో రాష్ట్రపతికి వున్న స్థానాన్ని పరిశీలించాము. ఇప్పుడు ఆ పదవికి ప్రస్తుతం జరగబోయే ఎన్నిక ప్రాధాన్యాన్ని గురించి పరిశీలిద్దాము.

ప్రజాస్వామ్యంలో దేనికి వంటంధించిన ప్రతి విషయం ప్రజలు క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయానికి వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం పటిష్ఠం కాగలుగుతుంది. ప్రజాస్వామ్యమంటే ప్రజాభీష్టం ప్రకారం నడచుకోవడం. ఆ ప్రజాభిప్రాయం ఎన్నికల సాధనంద్వారా వ్యక్తమవుతుంది. అయితే, ఒక విషయంపై ఒకసారి నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయమే ఎల్లకాలం వుండదు.

ప్రతి నిర్ణయం ఆచరణలో మంచిదో, కాదో తెలుస్తుంది అవసరమైతే నిర్ణయాన్ని మార్చుకొనడానికి అవకాశం వుండాలి. నిర్ణయాలు తీసుకున్న తర్వాత అంతర్జాతీయ, జాతీయ పరిస్థితుల దృష్ట్యా నిర్ణయాలు మార్చు చేయవలసి రావచ్చు. అందువల్ల నిర్ణీత కాలాలలో ప్రతివిషయంపైన ప్రజాభిప్రాయం పేరించుకోవాలి. మన దేశంలో ఈ కాలాన్ని అయిదు సంవత్సరాలుగా నిర్ణయించడము అందువల్ల ఏతి అయిదు సంవత్సరాలకు ఎన్నికలు జరుపుకుంటున్నాము. అప్పుడప్పుడు మధ్యంతర ఎన్నికలు కూడా జరుగుతున్నాయి.

స్వతంత్ర భారతదేశంలో ఇంతవరకు నాలుగు జనరల్ ఎన్నికలు జరిగాయి. మొదటి మూడు ఎన్నికలు ఒక ఎత్తు, నాల్గవది ఒక ఎత్తుగా భావించాలి. మొదటి వాటిలో కాంగ్రెసును ఎదిరించి పోరాడడమంటే అసాధ్యంగా వుండేది. కాంగ్రెసును ఓడించి ప్రభుత్వాన్ని హస్తగతం చేసుకుంటామని ఏదైనా ప్రతిపక్ష పార్టీ చెబితే హాస్యాస్పదంగా వుండేది. కాని, నాల్గవదానిలో కాంగ్రెసుపార్టీని గద్దెదించి దించాలనే పట్టుదలతో ప్రతిపక్షాలు ఎన్నికలలో పాల్గొన్నాయి.

నాల్గవ ఎన్నికల ఫలితాలు మనకు చాలా పాఠాలు నేర్పాయి. అవి దేశ చరిత్రలో ఒక ముఖ్యమైన మలుపు తిరగడానికి దోహదం చేశాయి. అందులో ఒకటేమంటే ప్రజలు తమకు ఇష్టంలేని ప్రభుత్వాన్ని ఎదనీ క్రమం చేయగలరని ఆచరణలో ఋజువుచేయడంజరిగింది. రెండవదేమంటే కాంగ్రెసంటే దేశం, దేశమంటే కాంగ్రెసుకాదని రెండుపేరు వేరని కనువిప్పు కలిగించాయి.

మన దర్శనీయాంశానికి ముఖ్యమైన దేమంటే కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వానికి ప్రజలు సుముఖంగా వేవున్నారు. అయితే, ఏనుకటివలె కాంగ్రెసు సిండికేట్ మీద బండి తోలకుండా ప్రతిపక్షాలను మరింత బలపరచి ప్రభుత్వ పక్షానికి ప్రజలు తీర్పులు వేశారు ప్రతిపక్షాల సహకారం లేకుండా రాజ్యాంగాన్ని మార్చే అవకాశం లేకుండా చేశారు.

దీనితో పాటు అధిక రాష్ట్రాలలో కాంగ్రెసును కాదని కాంగ్రెసేతర పక్షాలకు అధికారం కట్టబెట్టారు. కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వాన్ని అధిక రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలను స్థాపించడం ద్వారా ప్రజల చరిత్రగతి అయిపోయిన రాష్ట్రపతి కీలక స్థానాన్ని మరల దర్శనీయాంశం చేశారు. అందువలననే ప్రస్తుతం జరుగబోతున్న రాష్ట్రపతి ఎన్నికకు అధిక ప్రాధాన్యం వచ్చింది.

ఇంతవరకు రాష్ట్రపతి పదవికి జరిగిన మూడు ఎన్నికలు నామమాత్రమే, పైగా కాంగ్రెసు అభ్యర్థికి పోటీగా నిలబడినవారిని అపహాస్యం చేశారు. ఇలాంటి అపహాస్యానికి కారణం కాంగ్రెసు అభ్యర్థి విశేష గుణగణాల కంటె కాంగ్రెసుకున్న బలం ముఖ్యం, డిపాజిట్టు కూడా రాదని తెలిసి కాంగ్రెసుతో పోటి చేయడం విజ్ఞంగానే అపహాస్యంగా ప్రజలు భావించారు. గెలుపోటములతో సమిత్తం లేకుండా ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే ఎతిదానికి ఎన్నిక ఎంత అవసరమో విస్మరించాము.

ప్రథమ రాష్ట్రపతి ఎన్నికలో (1952) ఈ ప్రజాస్వామ్య సూత్రాన్ని ఒక గొంతు చెప్పింది. కాని, అప్పుడు కాంగ్రెసుకు వున్న బలాధిక్యత ఘోషలో ఆ గొంతు ఎవరికీ వినిపించలేదు ఆ గొంతుక శ్రీ కె టి షాది.

మొదటి ఎన్నిక

అయన డాక్టర్ రాజేంద్రప్రసాద్‌తో పోటీ చేశారు. తన ప్రత్యర్థి కన్న తాను శిష్ట వ్యక్తినని కె. టి. షా భావించలేదు రాజేంద్రప్రసాదే కన్నా తాను మిన్న అయిన జాతీయవాదినని గాని, దేశభక్తుడినని గాని ఆయన అనుకోలేదు. తనకు కనీసం ధరావతు కూడా దక్కదని కె. టి. షాకు తెలుసు.

అయినా ఆయన రాజేంద్రప్రసాద్‌తో పోటీచేయడం జరిగింది. ఎందుకు? ఎన్నికలు - నామమాత్రపు పోటీ అయినా సరే - లేని ప్రజాస్వామ్యం వర్ధిల్లమని చెప్పడానికి. ఆనాడు కె టి షా నెలకొల్పిన సత్యప్రదాయాన్ని పిచ్చివాని దర్శిగా భావించారు. అసలు ఆయన మన స్మృతిపథంలో కూడా లేరు. కాని, అయన మనను దేనిని నుంచి కాపాడుకోమని హెచ్చరించాడో అదే విషయలయంలో మన చిక్కుకు పోయినట్లు గత పదిహేను సంవత్సరాల చరిత్ర రుజువు చేసింది.

రాష్ట్రపతికి, ప్రభుత్వ నాయకునికి తేడాలేకుండా వ్యవహరించారు ప్రభుత్వానికి. పార్టీకి తేడా లేకుండా వ్యవహరించారు. పార్టీకి, దాని నాయకునికి తేడాలేకుండా చేశాము.

ఈ పరిస్థితికి మూలకారణం కేంద్రంలోను, దాదాపు అన్ని రాష్ట్రాలలోను ఒకేపార్టీ అధికారంలో వుండడం. ఒకవేళ కేంద్ర ప్రభుత్వానికి, ఒకరాష్ట్ర ప్రభుత్వానికి ఏ విషయంలోనైనా అభిప్రాయ భేదంచిన్నా దానిని ప్రభుత్వస్థాయిలోగాని, రాష్ట్ర పరిస్థాయిలోగాని, రాజ్యాంగద్వారాగాని పరిష్కరించకోక, తెరవెనుక పార్టీస్థాయిలో పరిష్కరించుకుంటూ ప్రజలను అంధకారంలో వుంచుతూవచ్చాం.

ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి చిన్నవిషయానికి ప్రధానిగావున్న నెహ్రూ, ముఖ్యమంత్రిగా వున్న మరొక పార్టీనాయకుడు అయిటకు వచ్చేవారు. ఆ ప్రభుత్వ విషయాన్ని తమ వ్యక్తిగత సమస్యగా మార్చి తమ సొంతవ్యవహారంవలె పరిష్కరించుకొనేవారు. అందువల్ల ప్రజాస్వామ్య సిద్ధాంతాలే గాక రాజ్యాంగం, రాజ్యాంగాన్ని పరిరక్షించవలసిన రాష్ట్రపతి కీలక పాత్రగల పదిగున పడిపోయాడు. ఇది 1952 నుంచి 1966 వరకు వున్న పరిస్థితి. దానిని 1967 తారు మారుచేసింది. కేంద్రంలో కాంగ్రెసుపార్టీ అధికారంలోకి వచ్చింది. అధిక రాష్ట్రాలలో కాంగ్రెసేతర పార్టీలు అధికారంలోకి వచ్చాయి. ఇదివరకు వ్యక్తిగతస్థాయిలో పరిష్కరించబడిన విషయాలు ఇప్పుడు ప్రభుత్వ స్థాయిలో పరిష్కరించబడాలి. ఇదివరలో ప్రజల కనుమరుగున జరిగిన సంప్రదింపులు ఇకముందు ప్రజల సమక్షంలో జరగాలి.

ఇకముందు కేంద్రప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వాలమధ్య వచ్చే భేదాభిప్రాయాలదృష్ట్యా అడుగడుగున రాజ్యాంగ వ్యవస్థంభనలు ఎచ్చే సూచనలున్నాయి. కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ 1959లో జరిగింది, 1967లో జరగడానికి వీలులేదు అని చేసిన హెచ్చరికలో ఉన్నర్థాన్ని ఇదే

ఇదివరకు తన చెప్పుచేతలలో లేని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రప్రభుత్వం విమిషాలమీద రాష్ట్రపతి ద్వారా రద్దుచేయించేది. 1959లో కేరళ కమ్యూనిస్టు మంత్రి వర్గాన్ని కాంగ్రెసు అర్యజులాలుగా ఉన్న ఇందిరాగాంధి రద్దుచేయించిందనేది జగమెరిగిన సత్యం.

రాష్ట్రపతి పదవిని రాజ్యాంగంలో ఇంత అనామకంగా సృష్టించుకో లేదనేది ఇక ముందు చరిత్ర ఋజువు చేయబోతున్నది.

రేపు కేంద్రం రాష్ట్రాలమధ్య ఉత్పన్నమయ్యే ప్రతి సమస్య రాజ్యాంగ ప్రతిష్టంభనకుదారితీసేదిగా ఉంటుంది కేంద్రంలో అధికారంలో వున్న పార్టీ తన దృక్పథం దృష్ట్యా ఆ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తుంది. రాష్ట్రంలో అధికారంలో వున్నపార్టీ దానిని ప్రతిఘటించి తన దృక్కోణం నుంచి ఆ సమస్య పరిష్కరించబడాలని పట్టుబడుతుంది. ఉభయ పార్టీలకు ఏకాభిప్రాయం కుదరక రాజ్యాంగ ప్రతిష్టంభన ఏర్పడుతుంది. ప్రభుత్వయంత్రాంగం స్తంభించి పోతుంది.

ఇలాంటి ప్రతిష్టంభనపరిష్కారం జాతీయఅంతర్జాతీయ సమస్యలపై విరుద్ధపార్టీలకు స్థూలంగా ఏకాభిప్రాయం వున్నప్పుడే సాధ్యమౌతుంది. కాని, మనకు ఆ సంప్రదాయంలేదు కేంద్రప్రభుత్వాన్ని చేబట్టిన పార్టీ అంతర్జాతీయ రంగంలో ఆలీన విధానాన్ని అనుసరించా లంటుంది, ఒక రాష్ట్ర ప్రభుత్వాన్ని చేబట్టిన పార్టీ దీన్ని వ్యతిరేకించాలంటుంది. మరొక రాష్ట్రప్రభుత్వాన్ని చేబట్టిన పార్టీ అమెరికా, పాకిస్తాన్‌లతో స్నేహసౌభ్రాతృత్వాలు పెంపొందించుకోవాలంటుంది. మరొక రాష్ట్ర ప్రభుత్వాన్ని చేబట్టిన పార్టీ చైనాతో స్నేహం నెరపాలంటుంది

అలాగే జాతీయ విధానాలలోకూడా కాంగ్రెసు ప్రణాళికల ద్వారా ఆర్థిక విధానాన్ని చక్కచేయాలంటుంది. స్వతంత్రపార్టీ ఆర్థిక ప్రణాళికలు పనికి రావంటుంది. ద్రవిడమున్నేత్రకజగిం ప్రణాళికలు రాష్ట్ర స్థాయిలో రూపొందించాలంటుంది, కమ్యూనిస్టుపార్టీ పరిశ్రమలన్నీ ప్రభుత్వపరం కావాలంటుంది.

ఇన్ని విధాల దృక్పథాలను ఎవరు సమన్వయించాలి. ప్రజలంతా విద్యావంతులై ప్రతి విషయంలోను తమ దృష్టి అభిప్రాయాలు వెలిబుచ్చినప్పుడు అది సాధ్యపడుతుంది. కాని, ఈనాడు ప్రజలు ఆ పరిస్థితులలో లేరు. ఈ విషాదకర పరిస్థితికి విద్యా సౌకర్యాల లోటేగాక రాజకీయ పార్టీల నిర్లిప్తత కూడా కారణం.

వివిధ పార్టీ ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించే పరిస్థితులలో లేవుకాబట్టి వాటిని రాజ్యాంగం ద్వారా పరిష్కరించుకోవలసివస్తుంది. అంటే రాజ్యాంగ పరిరక్షకుడు, రాజ్యాంగాన్ని పరిరక్షించవలసినవారు అయిన రాష్ట్రపతి కీలక పాత్ర వహించవలసివస్తుంది. చాల ముఖ్యమైన నిర్ణయాలు దీక్షశ్రేయస్సు దృష్ట్యా రాజ్యాంగాన్ని అనుసరించి రాష్ట్రపతి తీసుకోవలసివస్తుంది.

అంటంటి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవాలంటే రాష్ట్రపతి సమర్థుడైన వ్యక్తేకాక, రాజ్యాంగాన్ని క్షుణ్ణంగా అర్థంచేసుకోగలిగినవాడు, రాజకీయపార్టీలకు అతీతుడై న్యాయబద్ధంగా, నిష్పాక్షికంగా వ్యవహరించగల శక్తి స్థితిమంతుడు గలవాడు అయి వుండాలి. ఈ దృష్ట్యా రేపు జరగబోయే రాష్ట్రపతి ఎన్నికకు ఎనలేని ప్రాముఖ్యత వచ్చింది

ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం చేత గుర్తింపబడకపోయిన రాజకీయ పార్టీలు కీలకపాత్ర వహిస్తాయి. ప్రజాభిప్రాయాన్ని ప్రతి విషయంలోను రాజకీయ పార్టీలు రూపొందిస్తాయి అందువల్ల భారతదేశ చరిత్రనే మార్చబోయే రాష్ట్రపతి ఎన్నికలో వివిధపార్టీలు తమ తమ పాత్రలను నిర్వహించబోతున్నాయి. రాజకీయ పార్టీల పాత్రలు ఏమిటో ఆ తర్వాత భాగంలో దర్శించుదాము

జనవాక్యం

బాపట్ల ఫ్లడ్ రిపేర్స్ డివిజన్ సుఎత్తి వేస్తారా?

1964 అక్టోబరులో వచ్చిన వరదల ఫలితంగా బాపట్ల, రేపల్లె తాలూకాలకు చెందిన లక్ష ఎకరాలలోని పైర్లు నీటమునిగిపోయి, లక్షలకొలది టన్నుల ఆహారధాన్యాల అధికోత్పత్తికి తీవ్రమైన నష్టం కలుగడం మాత్రమే కాక రైతులు విపరీతంగా అన్ని విధాలా దెబ్బ తిన్నారు.

కర్నూలు జిల్లాలోని కొంత భాగం, గుంటూరు జిల్లాలోని హెచ్చు ప్రాంతం నుంచి వచ్చే వరద పూర్తిగా బాపట్ల తాలూకాకు చేరి సముద్రంలో పడుతుంది. రొంపేరు, కుందేరు ఏర్పూరు వాగు, నల్లమడ, కొల్లిపర్వ, తుంగభద్ర, భట్టిప్రోలు, రేపలె మొదలయిన పెద్ద మురుగు కాలువలకు తోడు, ఇంకా అనేకచిన్న మురుగుకాలవలద్వారా వరద పూర్తిగా బాపట్ల తాలూకాకు చేరుతుంది

ఈ పెద, చిన్న మురుగు కాలవను అభివృద్ధి పరచి వంట పొలాలను వరద ప్రమాదంనుంచి రక్షించడానికై 1964 డిసెంబరులో బాపట్ల ఫ్లడ్ రిపేర్స్ డివిజన్‌ను ఏర్పాటుచేశారు. దీనిక్రింద బాపట్ల, రేపల్లె, చీరాలలో సబ్ డివిజనులద్వారా కొంత అభివృద్ధిని కొనసాగించడం జరిగినది.

కాని, కాపలసిన మేరకు ఈ డివిజన్‌కు సొమ్ము కేటాయించక పోవడం. వలస మంజూరయిన పథకాలు ఇంకా రు.30 లక్షల మేరకు ఉన్నాయి. మంజూరు కావలసిన పథకాలు మరి రు. 20 లక్షలవరకు ఉన్నాయని తెలుస్తున్నది

ఈ పరిస్థితులలో ఈ డివిజన్‌ను ఎత్తివేయవచ్చని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఇదే నిజమైతే, ఇందువలన గుంటూరు జిల్లా పల్లపుప్రాంతం రైతులు తీరని నష్టానికి గురుకాక తప్పదు ఇప్పటి అన్యాయం అవుతుంది. కనుక బాపట్ల ఫ్లడ్ రిపేర్సు డివిజన్‌ను వరద పనివారణపనులు పూర్తి అయ్యేంతవరకు కొనసాగించవలసినది. తద్వారా రైతులకు తోడ్పడవలెనని విజ్ఞప్తి చేస్తున్నాము.

ఈ విషయాన్ని గమనించి ఆ యాప్రాంతాల రైతులు ఈ డివిజన్‌ను తీసివేయరాదంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తి లు కూడా పంపించవలసిందిగా కోరుచున్నాము.

ప్రగడ కోటయ్య ఎం. ఎల్. ఎ.
అక్కల కోటయ్య ఎం.ఎల్.సి.
కోన ప్రభాకరరావు ఎం ఎల్ ఏ.

విజయవాడ విద్యుచ్ఛక్తి అధికారుల నిర్లక్ష్యం

విజయవాడ లబ్బీపేటలో టి. టి. వి. ఆర్. వీధిలో వీధి దీపానికి ఇబ్బుపోయి 20 రోజులైనది మార్యారావు పేటలోని ఫ్యూజ్‌కాల్ ఆఫీసు వారికి ఈ విషయాన్ని గురించి ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా, "ఇదుగో మనిషిని పంపుతున్నా" మని అనడం తప్ప ఇంత వరకు పని జరుగలేదు. అధికారుల నిర్లక్ష్యానికి ఇంతకంటె నిదర్శనం మరేమి కావాలి? ఈ శాఖ ఉన్నతాధికారులు సమకింది ఉద్యోగులు సరిగా పనిచేసేటట్టు చూడగలరని ఆశిస్తున్నాము.

"ఒక బాధితుడు"

మద్దిగెడ్డ కాల్వపై వంతెన

తూర్పుగోదావరి జిల్లా అప్పర్‌గిలకు ప్రధాన దూరాన మద్దిగెడ్డ కాల్వకు కట్టిన వంతెన చాలా ఇరుకుగావుండడంవల్ల రోడు "ఎన్" ఆకారంలో వంపుగా వుండడంవల్ల తరచు చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి.

ఈ బ్రిడ్జి వెడల్పు 12 అడుగులు మాత్రమే కండించేత ఇరుకైన ఎక్కువులు, మనుషులు, వాహనాలు పైనుంచి అప్పుడప్పుడు పడిపోవడం జరుగుతున్నది.

ఇంజనీర్లు వచ్చి స్వయంగా పరిశీలించి రాత్రులందు ప్రయాణంచేసే బస్సులకు, లారీలకు ప్రమాదం జరగకుండా, వెంటనే బ్రిడ్జిని వెడల్పు చేయించడంగాని, లేదా 24 అడుగుల వెడల్పుతో కొత్త బ్రిడ్జి నిర్మించడంగాని చేయవలసినదిగా కోరుతున్నాను.

హనుమంతు సత్యనారాయణ
ఎందాయితీ సమితి సభ్యుడు, అడతిగిలం

అదనంగా మూడు లక్షల ఎకరాల నాగు

ఇరిగేషన్ పథకాల అమలువల్ల కిలిగే లబ్ధి: శ్రీ సిద్దారెడ్డి వివరణ

వరంగల్లు, ఏప్రిల్ 27— పదిహేడు కోట్లరూపాయల వ్యయంతో అమలుచేస్తున్న ఇరిగేషన్ పథకాలు పూర్తి అయితే రాష్ట్రంలో అదనంగా మూడు లక్షల ఎకరాలు సాగుక్రిందకు రాగలవని రాష్ట్ర సిటి పారుదల శాఖ మంత్రి శ్రీ ఎస్. సిద్దారెడ్డి నిన్న ఇక్కడి చెప్పారు.

వరంగల్లుకు సమీపంలో వున్న చాగల్లు గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ సిద్దారెడ్డి పైవిధంగా చెప్పారు.

మైనర్ ఇరిగేషన్ పథకాలకు కేటాయించిన 17 కోట్ల రూపాయలలోను 10 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే హెచ్చించినదని, ఇతర వ్యవసాయ కార్యక్రమాలతోబాటు ఇరిగేషన్ పథకాలను కూడా ప్రాధాన్యతల పథకాలుగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తితో వున్నదని ఆయన తెలిపారు.

నానాటికీ వెర్రితలలు వేస్తున్న చైనా "విప్లవం"

శ్రీ హ్యూగో పోర్టిస్

మావో తలపెట్టిన సాంస్కృతిక విప్లవం లక్ష్యం ఇప్పుడు రెడ్ గార్డులు వీధులలోకి లాగుతున్నట్టు కనుకాడు. అధికారంలోవుండి పెట్టుబడి దారీ మార్గాన్ని అనుసరిస్తున్న వారిపై దాడి చేయడమే ఈ విప్లవ లక్ష్యమని మొదట పేర్కొనబడింది, కడచిన ఆగస్టు కివ తేదీన చైనీస్ కమ్యూనిస్టు పార్టీ చేసిన తీర్మానంలోనే ఆ విధంగా పేర్కొనబడింది.

నేడు చైనాలో రివిజనిస్టులు, పెట్టుబడిదారీ మార్గాన్ని అనుసరిస్తున్నవారంటే అర్థం సోవియెట్ కమ్యూనిస్టు నాయకత్వమని, తమ ప్రజలకు రవ్యన్ నాయకులు సొంత ఆస్తిని సమకూరుస్తున్నారని మావో వుద్దేశ్యం, ఇది రివిజనిజమని ఆయన అభిప్రాయం.

కాగా, తమ పార్టీలో పెట్టుబడి దారీ మార్గాన్ని అనుసరిస్తున్నవారంటే రష్యా అభిప్రాయాలను బలపరుస్తున్నవారని చైనా కమ్యూనిస్టు పార్టీ వుద్దేశ్యం,

నేను చైనాలో వున్నప్పుడు ఒక పోస్టరు నాకు అన్నింటికంటె కొట్టవచ్చినట్టుకనిపించింది. దానిలో అయిదు ముఖాలున్నాయి, ఒక చైనీయుడు, ఒక అరబ్, ఒక నీగ్రో, ఒక యూరోపియన్, ఒక లాటిన్ అమెరికన్. "సమష్టి శత్రువుకు వ్యతిరేకంగా శ్రామికులందరు సమైక్యం కావా" దానిపై వినాదం వ్రాయబడివుంది.

సమష్టిశత్రువంటే సామ్రాజ్యవాదులు, "నియో—కలోనియలిస్టులని చైనీస్ కమ్యూనిస్టుల భాషన, రవ్యన్‌లు సామ్రాజ్యవాదులతో కలిసి కుట్రచేస్తున్నారని చైనా కమ్యూనిస్టులు ఆరోపణ. కాగా, "రివిజనిస్టు"లని విరసించడం ద్వారా రవ్యన్ నాయకులను చైనీయులు ఇదివరకే తమ సమష్టి శత్రువుల జాబితాలో చేర్చడం జరిగింది.

నాడు, నేడు

ఇదివరకటి "జెకన" కార్యక్రమానికి ఇప్పటి సాంస్కృతిక విప్లవానికి చాలా తేడా వుంది, లోగడ

"మధ్యేమార్గం ఒక్కటే ఇండియాకు శరణ్యం"

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27 |

రాష్ట్రాలు తమ అభిప్రాయాలను కేంద్ర ప్రభుత్వం అన్ని విషయాలలోను సాధ్యమైనంతగా సహకారం చేయగలదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడు హామీనిచ్చారు.

మధ్యేమార్గం అనుసరిస్తే ఇండియాకు శరణ్యమని ప్రధాని తెలిపారు.

కేరళలో మద్యనిషేధం రద్దు

త్రివేండ్రం ఏప్రిల్ 26 — దీనివలన నిన్న అందిన వరకు ప్రకటించాము. మిగిలిన భాగాలు ఈ దిగువ యిస్తున్నాము ఎడిటర్)

దేవాలయాలు మసీదులు, పాఠశాలలు, ఆసుపత్రుల సమీపంలో సారా దుకాణాలు వుండవని ఆయన అన్నారు.

ఒక విలేకరికి శ్రీ నంబూద్రిపాద్ జవాబు చెబుతూ, మంత్రివర్గంలో ఇద్దరు ముస్లిం లీగ్ సభ్యులు మద్యనిషేధం రద్దుకు తమ ప్రాతిపాదికత్వం తెలియజేశారు అన్నారు.

మిగిలిన పనికొరకు మంత్రులు మద్యనిషేధం రద్దుకు అనుకూలంగా వున్నారని ఆయన అన్నారు.

మద్యనిషేధం రద్దుకు అభ్యంతరం తెలియజేయవలసినదిగా మంత్రివర్గంలోని సభ్యులను ముస్లింలీగ్ ఆదేశించినది.

లీగ్ ప్రాతికూల్యం "చిక్కులకు దారి తీస్తుందా?" అని ప్రశ్నించగా, "లేదు" అని ముఖ్యమంత్రి జవాబు చెప్పారు.

"మద్య నిషేధం రద్దు చేసిన వలింలో అందోళన కార్యక్రమం అమలుజరపగలమని కోందు చేసిన ప్రకటన గురించి ప్రశ్నించగా, శ్రీ నంబూద్రిపాద్ 'వారికి నా సలహా ఏమిటంటే మద్యపానం దురలవాటు కనుక రాష్ట్రంలో పెద్దత్తున ప్రచారం కొనసాగించవలసినదని' అని అన్నారు.

కేరళలోని సర్వోదయ సంస్థలు అందోళన జరపగలమని ప్రకటించాయి.

మద్యనిషేధం రద్దుద్వారా కేరళకు పాలీనా ఎనిమిదికోట్ల రూపాయల ఆదాయం లభించవచ్చునని అంచనా

ఆదనపు ఆదాయం గురించి ప్రశ్నించగా "ఆ విషయం నేటి మంత్రివర్గ సమావేశంలో రాలే"దని ముఖ్యమంత్రి అన్నారు.

ఎప్పటినుంచి ఈ నిర్ణయం అమలులోకి వస్తుంది అని ప్రశ్నించగా అందుకు సంబంధించిన నిబంధనలను రూపొందిస్తున్నారని ఆయన అన్నారు

కేరళలో ప్రస్తుతం మద్యనిషేధం లేని ప్రాంతాలలోనే వెండిపాలు ద్వారా లిక్కర్ దుకాణాలను స్థాపించే హక్కును మంజూరు చేయడం జరిగాలదని ఆయన అన్నారు.

సెలిసైట్ జరపాలని స్టూడెంట్స్ కాంగ్రెసు సూచన

మద్యనిషేధం రద్దు సమస్యపై రాష్ట్రంలో సి. సెలిసైట్ జరిపాలని బ్రాహ్మణిషన్ సెలిసెట్ ప్రచారకోటనది ఈ ప్రంటులో కాంగ్రెస్ డెమోక్రటిక్ యూత్ ఫోరం, స్టూడెంట్స్ కాంగ్రెసు వున్నాయి.

ఈ విషయాన్ని ముఖ్యమంత్రికి సమర్పించిన మెమోరాండంలో సూచించారు.

సెలిసైట్ జరపకుండా మద్యనిషేధం రద్దుకు ప్రభుత్వం నిర్ణయించిన పక్షంలో "తీవ్ర పరిస్థితిని" ఎదుర్కొనవలసి వస్తుందని సెలిసైట్ ప్రంటునాయకుడు శ్రీ ఎస్. హరిహరన్ ఒక ప్రకటనలో హెచ్చరించారు

అవసరమైన పక్షంలో ప్రంట్ సభ్యులు ప్రభుత్వ కార్యాలయాలవద్ద ధర్నాలు జరపగలరని ఆయన అన్నారు.

"దురదృష్టకర నిర్ణయం"

మద్యనిషేధం రద్దుకు ప్రభుత్వం గైకొన్న నిర్ణయం "అభివృద్ధి నిరోధక దురదృష్టకరమైనది" అని ప్రముఖ కాంగ్రెసు నాయకుడు, ఉన్నతి మద్రాసు ప్రభుత్వంలో మాజీ మంత్రి శ్రీ కె. మాధవమేనన్ వ్యాఖ్యానించారు.

మొత్తం రాష్ట్రంలో మద్యనిషేధం అమలుకు గాదులు విధించాక్కడం ద్వారా దేశానికి ఎంతో నష్టాన్ని కలిగించినట్లుగా ఆయన వ్యాఖ్యానించారు.

"ఈ నిర్ణయం దేశ భవిష్యత్తుకు తీవ్ర ప్రమాదాన్ని తెస్తుంది" అని కేరళ ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ కె. పి. కుట్టి కృష్ణన్ నాయర్ అన్నారు.

రాష్ట్రంలో కమ్యూనిస్టుపార్టీని బలపరచుకొనడానికి మద్యనిషేధం రద్దును ఉపయోగించుకొన్నారని ఆయన అన్నారు.

కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని వ్యాఖ్య

మద్యనిషేధం రద్దుకు రాష్ట్ర ప్రభుత్వం గైకొన్న నిర్ణయం "అభివృద్ధి నిరోధక దురదృష్టకరం" కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. సి. అబ్రహాం వ్యాఖ్యానించారు.

ప్రజాభిప్రాయాన్ని తోసిపుచ్చి కేరళ ప్రభుత్వం ఈ నిర్ణయం గైకొన్నట్లు ఆయన తెలిపారు.

వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను గురించి అధ్యయనం చేసుకొనే నిమిత్తం అమెరికాలో ఆ నెలలో పర్యటనకు వెళుతున్న 11 మంది రైతులతో మాట్లాడుతూ జనరల్ ఎన్నికల ఎన్నికల దశలో కొత్త స్వరూపం అవతరించినదని. ఇందువల్ల బాధపడనవసరం లేదని శ్రీమతి గాంధీ అన్నారు

ఇండియా సుస్థిరమైనదేశమని, ప్రస్తుతం దేశ వ్యవస్థలో పెక్కు పరిణామాలు వస్తున్నాయని ఆమె చెప్పారు

ఇండియా పరిహద్దులలో చైనా, పాకిస్తాన్‌ల దురాక్రమణ ధోరణి కారణంగా మన నాదాన సంపత్తిని అభివృద్ధి పరిచి కాపాడుకుంటూ రక్షణను పటిష్ఠంచేయవలసి వస్తుందని ప్రధాని తెలియజేశారు. సరిహద్దులలో దురాక్రమణ ప్రమాదం ఇంకా తొలగిపోని దృష్ట్యా, దేశ రక్షణను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయజాలదని ఆమె పేర్కొన్నారు.

దేశంలో నెలకొన్న ప్రాంతాలలోని పంటల పరిస్థితి విషయమై ప్రస్తావించి ఈ పరిస్థితిని గురించి ప్రభుత్వం పూర్తిగా గమనించుచున్నదని, సాధ్యమైనంత వర్షాలు కూడా గైకొంటున్నదని శ్రీమతి గాంధీ చెప్పారు.

రాష్ట్రపతి పదవికి జాకిర్ హుస్సేన్ పేరు సూచన

ముందుగాతాను ప్రతిపాదించినట్టు కబీర్ వెల్లడి

కృష్ణగిరి ఏప్రిల్ 27 — రాష్ట్రపతి పదవికి డాక్టర్ జాకిర్ హుస్సేన్ పేరును తను ముందుగా సూచించినట్టు పార్టీ పెద్దలు సభ్యులు శ్రీ హుమాయున్ కబీర్ నేడిక్కడ వెల్లడించారు.

తమ ప్రతిపాదన తరువాతనే కాంగ్రెసు పార్టీ రంగంలోకి వచ్చినదని ఆయన అన్నారు

డాక్టర్ జాకిర్ హుస్సేన్ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించారు "మతత్వ" ప్రచారానికి దిగిన వారు ఆయన అభిప్రాయపడ్డారు.

డాక్టర్ జాకిర్‌హుస్సేన్ ఎన్నిక పదవులలో కాంగ్రెసేతర మంత్రి వర్గాలలోనట్టి దాభేదం బాధపడుచున్న వలసిన అవసరం లేదని ఆయన అన్నారు

ఉన్నత పదవికి డాక్టర్ జాకిర్‌హుస్సేన్ తగినవారని ఆయన అన్నారు.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధ ఒప్పందం

శ్రీ చాగ్లా వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27 — అణ్వస్త్రాల వ్యాప్తి నిరోధక ఒప్పందంపై సంతకం చేసే విషయంలో పరాయాధికరణ సంఘం పర్యటన అంతరం వారి తుది రూపాన్ని చూచిన తర్వాతనే ఇండియా ఒక నిర్ణయానికి రాగలదని విదేశ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ చాగ్లా వివరించారు. శ్రీ చాగ్లా జనీవా నుండి నేడు ఇక్కడకు తిరిగి వచ్చారు.

జనీవాలో అనేక సభ్యదేశాల ప్రతినిధులతో శ్రీ చాగ్లా చర్చలు జరిపారు.

అణ్వస్త్ర రహిత దేశాలన్నిందికి ఆమోదయోగ్యంగా వుండేటట్టు ఈ ఒప్పందానికి ఇండియా ప్రతిపాదించిన తలపెట్టిన సవరణలకు మార్పులను వాటిలో అనేక దేశాలు మనను సమర్థించవలసని తాను అభిప్రాయపడినట్టు ఆయన చెప్పారు.

ఇండియా అణ్వస్త్ర సాంకేతిక శాస్త్రంలో మిక్కిలి అభివృద్ధిని సాధించినదని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందగలదని తాను భావిస్తున్నానని శ్రీ చాగ్లా చెప్పారు.

సమితి తీర్మానానికి అనుకూలంగా వుండే ఏ విధమైన అణ్వస్త్రవ్యాప్తి నిరోధకఒప్పందంమీదనైనా సంతకంచేయడానికి ఇండియా సిద్ధమేనని కూడా ఆయన ఉద్ఘాటించారు.

ఇండియా అణ్వస్త్రాలు కలిగి వుండరాదని కోరేవక్షంలో భద్రతకు గట్టి హామీ కలదనే విశ్వాసం మనకు కలగాలని శ్రీ చాగ్లా వక్కాణించారు.

"ప్లానింగ్‌కు ఆటంకం ఏర్పడబోదు"

శ్రీ అశోక మెహతా స్పష్టీకరణ

న్యూఢిల్లీ ఏప్రిల్ 26 — ఇటీవల జనరల్ ఎన్నికల పిదప దేశంలోని వివిధ రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినందువల్ల పాలనా ధోరణికి ఎట్టి అవరోధం వుండబోదని ప్లానింగ్ మంత్రి శ్రీ అశోక మెహతా నేడు స్పష్టం చేశారు.

ప్రస్తుతం అమలవుతున్న పాలసీలు సత్ఫలితాలనే ఇచ్చేటట్టు సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ అశోక మెహతా ఈ విషయాన్ని స్పష్టంచేయడం జరిగింది

కాంగ్రెసు పార్టీ ఇచ్చిన సూచనలను శ్రీ ఎస్. ఎస్. మిశ్రా ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. పెక్కు రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన దృష్ట్యా ప్లానింగ్ సక్రమంగా కొనసాగగలదా అన్న విషయమై సందేహాలు కలుగుతున్నట్టు శ్రీ మిశ్రా తమ ప్రసంగంలో వ్యక్తం చేశారు.

ఎన్నికల పిమ్మట పెట్టుపారీల ప్రభుత్వాలు అధికారంలోకి రావడంవల్ల జాతీయ స్వరూపం మార్పు చెందినప్పటికీ, ప్లానింగుకు ఏ రాష్ట్రాల ముఖ్యమంత్రి అడ్డు వస్తు లేదని శ్రీ మెహతా తెలియజేశారు

ఇటీవల జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో ప్లానింగ్ విధానాన్ని సక్రమంగా అనుసరించాలన్న ఇరుపాలనాని ముఖ్యమంత్రులు వ్యక్తం చేశారని దేశం ఎదుర్కొంటున్న సమస్యల గురించి పరస్పర అవగాహన చేసుకోవాలని కూడా ముఖ్యమంత్రులు అభిప్రాయపడ్డారని శ్రీ అశోకమెహతా చెప్పారు.

ప్లానింగ్ ప్రాథమిక విధానాలను గురించి పక్కన ముఖ్యమంత్రి కూడా మర్చించ లేదని ప్లానింగ్‌మంత్రి స్పష్టంచేశారు.

పాకిస్తాన్‌తో వాణిజ్యం ఒప్పందం: రష్యా సుముఖత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27 — పాకిస్తాన్‌తో దీర్ఘకాలిక ప్రాతిపదికపై వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకొనాలన్న ప్రతిపాదనను పరిశీలించడానికి సోవియెట్ యూనియన్ సమ్మతించింది.

ప్రస్తుతం మాస్కోను సందర్శిస్తున్న పాకిస్తాన్ వాణిజ్య ప్రతినిధివర్గానికి సోవియెట్ సర్టియాన్ తెలియజేసినట్టు విన్న రాత్రి వాయిస్ ఆఫ్ రెడియో ఎనౌన్సు చేసింది.

పాకిస్తాన్ ప్రస్తుతం సోవియెట్ దేశాలతో నెరపుతున్న వాణిజ్య దాని మొత్తం వ్యాపారంలో 30 శాతానికి సమానమని అంచనా వేస్తున్నారు.

త్రిభాషా సూత్రం స్థానే ద్విభాషా బోధన

పార్లమెంటు సభ్యుల కమిటీ సిపారసు

న్యూఢిల్లి, ఏప్రిల్ 26 —

త్రిభాషా సూత్రాన్ని రద్దుచేసి అందుకు బదులుగా ప్రతి విద్యార్థి తన మాతృభాషతోపాటు ఇంగ్లీషునుగాని లేదా ఇతర విదేశ భాషనుగాని లేదా రాజ్యాంగం ఎనిమిదవ షెడ్యూలులో వివరించిన 14 భాషలలో ఒక్కదానినిగాని నిర్బంధంగా అభ్యసించాలని విద్యా విషయాల పార్లమెంటు సభ్యుల కమిటీ నేడు సూచించినది

త్రిభాషాసూత్రం క్రింద మాతృభాషతో పాటు హిందీ ఇంగ్లీషు భాషలను నిర్బంధంగా అభ్యసించాలన్న సూచనను ఎడ్యుకేషన్ కమిషన్ ఆమోదించింది.

ఎడ్యుకేషన్ కమిషన్ సిఫారసులకు గైకొనవలసిన చర్యలను సూచించే నిమిత్తం ఈ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.

28 వ తేదీన ఇక్కడ జరుగనున్న రాష్ట్రవిద్యాసంస్థల సభకు తగిన ప్రాతిపదికను నిర్ణయించే నిమిత్తం ఈ కమిటీ గత సోమవారంనుంచి సమావేశమౌతున్నది.

హిందీ, ఇంగ్లీషు భాషలను నిర్బంధంగా అభ్యసించడాన్ని రద్దుచేయాలని సిఫారసు చేస్తూ, కమిటీ అనుసంధాన భాష అవశ్యకతను గురించి కూడా చర్చించినట్టు సర్వసమ్మతివర్గం ద్వారా తెలుస్తున్నది.

ఒక విద్యార్థి రెండవ భాషను ఎన్నిక చేసుకొనేటప్పుడు, కేంద్రంలో అధికార భాషగా వున్న హిందీని ఎన్నుకొనాలని ప్రోత్సహించడం జరగగలదని కూడా తెలుస్తున్నది.

త్రిభాషా సూత్రం రద్దుకు కమిటిచేసిన సిఫారసును, 28 వ తేదీ నుంచి ఇక్కడ రెండు రోజులపాటు జరుగనున్న రాష్ట్ర విద్యామంత్రుల సభ ఆమోదించే పక్షంలో, ప్రస్తుతం అమలులో వున్న-ప్రాంతీయ భాష హిందీ, ఇంగ్లీషు ఈ మూడు భాషలను నిర్బంధంగా అభ్యసించాలన్న నియమానికి స్వస్తిచెప్పడం జరుగుతుంది.

భారతీయ సంస్కృతికి, వికాసానికి మూలమైన సంస్కృత భాషకు ఉన్నతమైన స్థానాన్ని కల్పించాలని కమిటీ యోచిస్తున్నది, ఈ విషయమై రేపటి సమావేశంలో కమిటీ ఒక నిర్ణయానికి రాగలదు.

1976 వ సంవత్సరానికల్లా బాలలందరికీ కనీస విద్య అయిదు సంవత్సరాల సమర్థమైన ప్రాథమిక విద్యను సమకూర్చాలని కూడా కమిటీ అభిప్రాయపడింది.

అనిశ్చితమైన ఏడు సంవత్సరాల విద్యాభ్యాసాన్ని 1986నాటికి బాలలందరికీ సమకూర్చడం జరగాలని, శతాబ్దం చివరకు పది సంవత్సరాల విద్యాభ్యాసాన్ని అందరికీ సమకూర్చడం జరగాలని కమిటీ అభిప్రాయపడింది,

సెకండ్ లాంగ్వేజ్ అభ్యాసాన్ని పదవ తరగతి చివరివరకు కొనసాగించాలని కమిటీ సిఫారసు చేసింది.

విద్యార్థి తమ ఇష్టవచ్చిన భాషను మూడవ భాషగా అభ్యసించవచ్చునని, సాధారణంగా ఎనిమిదవ తరగతినుంచి జరగాలని కమిటీ అభిప్రాయపడింది.

రాష్ట్రపతి పదవికి ఎన్నిక

అభ్యర్థుల జయాపజయాలపై అంచనా వేయలేని పరిస్థితి

ఉభయ పక్షాలచే విజయావకాశాలపట్ల విశ్వాసం ప్రకటన

న్యూఢిల్లి ఏప్రిల్ 26 —

రాష్ట్రపతి పదవికి ఎన్నిక జరగడానికి ఇంకా తొమ్మిదిరోజులు మాత్రమే వ్యవధి వున్నప్పటికీ, ఎవరికి ఓటు వేయాలన్న విషయమై ఓటర్లలో అనిశ్చిత పరిస్థితి ఏర్పడిన సూచనలు కనిపిస్తున్నవి

ఇంతకు ముందెన్నడు రాష్ట్రపతి పదవికి ఎన్నిక విషయమై ఇలువంటి పరిస్థితి ఏర్పడలేదు ఇతరులు అటు కేంద్ర ప్రభుత్వంలోను, ఇటు రాష్ట్రాలలోను కూడా కాంగ్రెసు పార్టికి అత్యధిక మెజారిటీ వున్నా కారణంగా ఎన్నికలలో ఎవరు గెలుస్తారన్న విషయం ముందుగా ప్రజలు సులభంగా ఊహించుకునేవారు.

కాని ఇప్పుడు పరిస్థితులు అందుకు చాలా భిన్నంగా వున్నాయి. ఎవరూ ఊహించని విధంగా రాజకీయ పరిస్థితులలో పెద్ద మార్పులు వచ్చినందున రాష్ట్రపతి పదవికి తమ అభ్యర్థి గెలవగలరన్న ధైర్యస్థయిర్యాలు ప్రతిపక్షాలలో ఏర్పడ్డాయి.

రాష్ట్రపతి పదవికి ఎన్నికలో తమ అభ్యర్థి డాక్టర్ జాకిర్ హుస్సేన్ గెలుపొందగలరని కాంగ్రెసు పార్టీ వారు, శ్రీ కోకా సుబ్బారావు విజయం తథ్యమని కాంగ్రెసుపార్టీ విశ్వసిస్తున్నది.

కొందరు కాంగ్రెసేతర పక్షసభ్యులు పట్టుకు కూడా తమకు లభించగలదని కాంగ్రెసు భావిస్తున్నది.

తను అభ్యర్థి శ్రీ కోకా సుబ్బారావు విజయం పట్ల ప్రతిపక్షాల ఆశాభావంతో వున్నాయి. కాంగ్రెసు ప్రతిపాదించిన అభ్యర్థి కంటె తమ అభ్యర్థి శ్రీ కోకా సుబ్బారావు అని విధాలా రాష్ట్రపతి పదవికి యోగ్యులని ప్రతిపక్షాల విశ్వాసం. అంతేకాకుండా పెక్కుమంది కాంగ్రెసువాదులు అనేక కారణాలవల్ల డాక్టర్ జాకిర్ హుస్సేన్ కంటే శ్రీ కోకా సుబ్బారావుకే ఓటు చేయగలరన్న ధృఢ విశ్వాసం ప్రతిపక్షాలలో కానవస్తున్నది.

తమ తమ అభ్యర్థుల కోసం ఉభయ పక్షాల నాయకులు ముమ్మరంగా ప్రచారాన్ని సాగిస్తున్నారు.

రాష్ట్ర రాజధానులలో వున్న శాసనసభ్యులను కలుసుకుని, తమ అభ్యర్థికే ఓటుచేయవలసిందిగా ఉభయ పక్షాలవారు వేడే వేడే విజ్ఞప్తి చేయడం ప్రారంభించారు

రాష్ట్ర రాజధానులలో కేంద్ర మంత్రులు స్వయంగా ప్రచారం ప్రారంభించడంతో పాటు డాక్టర్ జాకిర్ హుస్సేన్ అందరిమద్దతు పొందడానికి అర్హమైన వ్యక్తి అని తెలుపుతూ, కాంగ్రెసు అభ్యర్థికే ఓటుచేయాలని కాంగ్రెసేతర పార్లమెంటు సభ్యులకు, శాసన సభ్యులకు విజ్ఞప్తిచేస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ లేఖలు వ్రాశారు.

ప్రెసిడెంట్ ఎలెక్షన్‌ను స్వల్పమైన సమస్యగా భావించకుండా జాతీయ సమస్యగా పరిశీలించాలని ప్రధాని ఆ లేఖలో విజ్ఞప్తి చేయడం జరిగింది.

ప్రధాని చేసిన ఈ విజ్ఞప్తి ప్రతిపక్ష నాయకుల ఆగ్రహావేశాలకు గురయింది. శ్రీమతి ఇందిర చేసిన విజ్ఞప్తిని తీవ్రంగా విమర్శిస్తూ స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీరాజగోపాలాచారి వేడు మద్రాసులో ఒక ప్రకటన చేశారు.

లోకసభలో సి. పి. ఎస్. పి. కార్యదర్శి శ్రీ సమర్‌గునా కూడా ప్రధానిని విశదంగా విమర్శించారు. కాంగ్రెసేతర పార్లమెంటు సభ్యులకు, లేఖలు వ్రాయడం ద్వారా ప్రధాని తమ రాజకీయ అధికారాన్ని ఉల్లంఘించారని ఆయన విమర్శించారు.

పరిపాలనా సంస్కరణల సంఘం తుది సిఫారసులు

కమిషన్ చైర్మన్ శ్రీ హనుమంతయ్య వివరణ

కలకత్తా, ఏప్రిల్ 27 — పరిపాలనా సంస్కరణల సంఘానికి చెందిన 20 పరిశీలన బృందాలలో నాలుగు బృందాలు తమ సిఫారసులను కమిషన్‌కు ఇవ్వగా మిగిలిన 16 బృందాలు తమ సిఫారసులను ఇవ్వడానికి సమర్థించిన్నట్టు పరిపాలన సంస్కరణల సంఘం చైర్మన్ శ్రీ కె. హనుమంతయ్య నేడు వెల్లడించారు. కమిషన్ తుది సిఫారసులలో ఈ నివేదికలను చేర్చడం జరుగుతుందని. ఆయన చెప్పారు.

ప్రభుత్వానికి సమర్పించే నిమిత్తం పరిపాలనా సంస్కరణల సంఘం తుది సిఫారసులు ఎప్పటికి సిద్ధం కాగలవో తాను చెప్పజాలనని శ్రీ హనుమంతయ్య నేడు పత్రికలవారికి తెలియజేశారు.

తాను నేటి ఉదయం మొట్టమొదటి సారిగా కాంగ్రెసేతర రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీని కలుసుకొని, పరిపాలనా విషయాలను గురించి చర్చించినట్టు శ్రీ హనుమంతయ్య తెలిపినట్టు జేశారు. అన్ని విషయాలలోను శ్రీ అజయ్‌ముఖర్జీ పూర్తి సహకారం అందజేశారని, తక్కిన కాంగ్రెసేతర ముఖ్యమంత్రుల నుంచి ఇదేవిధమైన సహకారం తనకు లభ్యం కాగలదన్న ఆశాభావాన్ని శ్రీ హనుమంతయ్య వ్యక్తం చేశారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, గత 20 సంవత్సరాల కాలంలో వాస్తవంగా పరిపాలనాసంస్కరణలు ఏమీలేవని, ఇ తవరకు తాము జరిపినవి కేవలం సద్దుబాట్లుమాత్రమేనని, సంస్కరణలు కావని ఆయన తెలియజేశారు.

ప్రత్యేక్షర్గంపై ప్రతీకార చర్యలు

ముఖ్యమంత్రి, ఇతర మంత్రులపై శ్రీ జలగం వెంగళరావు విమర్శన

ఖమ్మం, ఏప్రిల్ 26 — మంత్రులు పల్లలలో పరిటేచే సందర్భంలో ప్రత్యేక్ష వర్గానికి చెందిన కాంగ్రెసు వాదులపై ప్రతీకారచర్య గైకొనే ప్రయత్నం పిదపనాటికి పోతే రాష్ట్రంలో రాజకీయ వాతావరణం మరింత కలుషితమవుతుందని శ్రీ జలగం వెంగళరావు అన్నారు

శ్రీ పద్మారెడ్డిని మంత్రివర్గంలోకి తీసుకొన్నంత మాత్రాన పరిస్థితి పరిష్కరించబోదని ఆయన అన్నారు

ముఖ్యమంత్రి అయిన మంత్రివర్గ సహచరులు ప్రత్యేక్ష వర్గంపై ప్రతీకార చర్యలు గైకొనాలనే వైఖరి అవలంబిస్తున్నట్టు శ్రీ జలగం వెంగళరావు ఆరోపించారు.

"ప్రత్యేక్షవర్గాన్ని అణచివేయాలని" శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆయన మంత్రివర్గ సహచరులు సంకల్పించిన పక్షంలో రాష్ట్రంలో అరాజకం రాగలదని ఆయన హెచ్చరించారు.

ఇతర రాష్ట్రాల నుంచి రాజకీయ పాఠాలను నేర్చుకొనాలని ఆయన సూచించారు.

కిరణ్‌కుమార్ హత్యచూడ అధికారాలు ఇవ్వాలనే ప్రతిపాదనను గురించి ప్రస్తావించగా, ఈ చర్య అధికార వికేంద్రీకరణను పరిపుష్టంచేయడానికి ఉద్దేశించినదని వ్యాఖ్యానించారు.

గోదావరిపై వంతెనలు ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి చేసిన ప్రకటనపట్ల ఆయన అసంతృప్తి వ్యక్తపరచారు.

విదేశీ పాలకులు కూడా స్థానిక సంస్థలకు కొన్ని అధికారాలను ఇచ్చారని, ఇప్పుడు ఆ పరిస్థితిని తారుమారు చేస్తున్నారని అన్నారు.

గోదావరిపై ప్రత్యేకంగా వంతెన

నిర్మాణం అన్నివిధాలా సులభమని మంత్రి రాఘవులు వివరణ

రాజమండ్రి, ఏప్రిల్ 26 — ప్రస్తుతం గోదావరిపై నిర్మిస్తున్న రైలువంతెనను రైలు-రోడ్డు వంతెనగా నిర్మించడానికి బదులు రాజమండ్రివద్ద గోదావరి నదిపై ప్రత్యేకంగా రోడ్డుబ్రిడ్జి నిర్మించుకొనడం అన్నివిధాలా సౌలభ్యమైనదిగా రాష్ట్ర విద్యామంత్రి శ్రీ టి. వి. రాఘవులు నిన్న విలేకరులవారికి తెలిపారు.

ప్రస్తుతం నిర్మిస్తున్న రైలు వంతెనను, రోడ్డు రైలు వంతెనగా మార్చి నిర్మించినప్పుడు నిన్ని చిక్కులు తలెత్తుతాయని శ్రీ రాఘవులు పేర్కొన్నారు.

రైలువంతెనను రైలు-రోడ్డు వంతెనగా నిర్మించడానికి అయ్యేఖర్చు, ప్రత్యేకంగా రోడ్డువంతెన నిర్మించడానికి అయ్యే ఖర్చుకు పెద్దగా వ్యత్యాసంవుండదని ఆయన చెప్పారు.

రైలు-రోడ్డు వంతెన నిర్మాణపు నక్షా చేసే పక్షంలో రాష్ట్రప్రభుత్వం ఒక కోటి రూపాయల కేంద్రం గ్రాంటును వదలుకొనాలని అన్నారు.

రాష్ట్ర ప్రాజెక్టుల నిర్మాణ కార్యక్రమాలలో మాంద్యం

నీధుల కేటాయింపుల విషయంలో కొత్త పద్ధతి పర్యవసానం

హైదరాబాద్, ఏప్రిల్ 27 —

సాలుసరి కేటాయింపులలో కాలనీల కేటాయింపుచేసే కారణంగా రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులలో మాంద్యం ఏర్పడినట్టు తెలియజేశారు

నీధులను ఈ నెల నుంచి ఏ నెల కొత్త పద్ధతి అమలుపరచబడిన ప్రాజెక్టుల నిర్మాణ కార్యక్రమాలు ప్రభుత్వం ప్రతినిధి ఒకరు నేడు

నీధుల కొరత కారణంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు మొత్తం రు. 8.5 కోట్ల కేటాయింపులో రు 80 లక్షలను మాత్రమే ప్రభుత్వం ఈ నెలలో కేటాయించినది ఇదేవిధంగా శ్రీశైలం ప్రాజెక్టుకు రు 4.5 కోట్లకుగాను రు. 30 లక్షలు మాత్రం ప్రాజెక్టుకు రు. 1.20 కోట్లకుగాను రు 10 లక్షలను మాత్రమే ఈ నెలలో ప్రభుత్వం కేటాయించింది.

ప్రాజెక్టుల నిర్మాణం పనులలో ఏడాదిలో నాలుగైదు నెలలు మాత్రమే తాము పనిచేయగలమని, ఎక్కువ పని వేసవి కాలంలో మాత్రమే జరుగగలదని ప్రభుత్వ అధికార ప్రతినిధి తెలియజేశారు.

నీధులు సకాలానికి వర్షాకాలంలో నిర్మాణకార్యక్రమం కొనసాగించడం సాధ్యంకాదని ఆయన చెప్పారు.

బ్యాంకులలో ప్రభుత్వానికి డబ్బు నిల్వలేమీ లేవని, కనీసం ఓవర్‌డ్రాఫ్టులు పుచ్చుకోడానికి కూడా అవకాశం లేనందున ప్రభుత్వానికి ప్రత్యామ్నాయ మార్గం ఏమీ కనపడడంలేదని తెలిపారు.

నెలసరి కేటాయింపుల విషయంలో కొత్త పద్ధతి అవలంబించడంవల్ల రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణ కార్యక్రమాలకి అంతరాయం కలుగగలదని అన్నారు. దీనివల్ల విద్యుత్ లేక ఆరోగ్యశాఖల వంటి ప్రభుత్వ శాఖల పనికి ఎట్టి విఘాతం కలుగకపోయినప్పటికీ ప్రాజెక్టులకు అంతరాయం కలుగక తప్పదని ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

నాగార్జునసాగర్ రిజర్వాయర్ నుంచి కృష్ణా డెల్టా మొదటి పంటకు ఆరున్నర లక్షల ఎకరాలకు నీరు సరఫరా చేయవలసి వుండగా కూడా అయిదు లక్షల ఎకరాలకు నీరు సరఫరా చేయవచ్చునని అయన అన్నారు, అయితే ప్రాజెక్టు నిర్మాణం నిర్ణీత కార్యక్రమం ప్రకారం కొనసాగినట్లయితే ఇది సాధ్యంకాగలదని ఆయన స్పష్టం చేశారు

ఇప్పుడు ప్రాజెక్టు నిర్మాణం నిలచిపోయినదని ఆయన తెలియజేశారు,

ప్రాజెక్టు నిర్మాణం చురుకుగా కొనసాగడానికి ప్రతినెల రెండు కోట్ల రూపాయలు అవసరమని, అయితే ఏప్రిల్ నెలలో రు. 80 లక్షలు మాత్రమే లభ్యం చేయడం జరిగినదని అన్నారు.

అందువల్ల పని వారికి జీతాలు చెల్లించకుండా పని కొనసాగించడం కంట్రాక్టర్లకు సాధ్యంకాని పనిగా కనిపిస్తున్నది.

నెలవారీ నిధుల కేటాయింపువల్ల మైనరీ ఇరిగేషన్ ప్రాజెక్టులకు కూడా అవరోధం ఎర్పడినదని ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

తుంగభద్ర దిగువ కాల్వ, కె. సి. కాల్వలకు తుంగభద్ర రిజర్వాయర్ నుంచి అనుకున్న మొత్తంలో నీరు సరఫరా చేయడానికి మైనారు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినదని కూడా ఆయన చెప్పారు.

రైతుల కోర్కెపై నాగార్జునసాగర్ మళ్ళింపు కాల్వలు ఈ నెల 24వ తారీఖున తెరవబడినవని, నెలాఖరు వరకు వాటిని వుంచడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఈ కాల్వలను నిర్ణీత కార్యక్రమం ప్రకారం ఈనెల 15 వ తేదీన మూసివేయవలసి వున్నప్పటికీ 24 వ తేదీన మూసివేయడం జరిగిందని. ఈ విధంగా కాల్వలను మూయడం 10 రోజులు ఆలస్యమైనందున మొదటిపంటకు నీరు విడుదల చేయడంలో కూడా 15 రోజులు ఆలస్యం అవుతుందని అధికార ప్రతినిధి తెలియజేశారు.

మార్చిలో రాష్ట్రంలోని అయిదు కంపెనీల నమోదు

హైదరాబాద్ ఏప్రిల్ 27 — 36 లక్షల రూపాయలకు అనుమతింపబడిన పెట్టుబడిగల అయిదు కంపెనీలు మార్చి నెలలో రాష్ట్రంలో నమోదు అయినాయి ప్రభుత్వ రంగంలోని ఒక కంపెనీ ప్రయివేట్ కంపెనీ ఒక రిజిస్టర్‌నుంచి తొలగింపబడినవి నుం.

ఫిలింఫాన్స్ అసోసియేషన్‌చే

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఏప్రిల్ 27 — ఉత్తర ప్రదేశ్ గవర్నర్‌గా నియుక్తులైన డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డికి మొన్న నెల్లూరు ఫిలింఫాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన సన్మానం జరిగింది. శ్రీ గోపాలరెడ్డి ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు.

రెడ్‌క్రాస్ స్కూలులో జరిగిన ఈ సన్మాన సభకు స్థానిక ఫిలింఫాన్స్ అసోసియేషన్ అధ్యక్ష

"బీహార్‌కు విత్తనాలు, ఆహార ధాన్యాలు కానుకగా ఇవ్వండి"

-ఆంధ్రప్రదేశ్‌కు జయప్రకాశ్ విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 27—

దుర్భరమైన క్షామపరిస్థితులతో అవుతున్న బీహార్‌కు సహాయం చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్‌కు సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విజ్ఞప్తి చేశారు.

పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో మాట్లాడుతూ బీహార్‌కు కావలసిన 80 వేల టన్నుల విత్తనాలలో గణనీయమైన భాగాన్ని కానుకగా ఇవ్వడం ద్వారా బీహార్‌కు ఆంధ్రప్రదేశ్ పశ్చాత్తరం సహాయపడగలదని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

ఈ విషయంలో బీహార్‌కు ఆంధ్రప్రదేశ్. ఒరిస్సాలు మాత్రమే సహాయం చేయగలవని అన్నారు.

బీహార్‌కు ఆహార ధాన్యాలను కూడా కానుకగా ఇవ్వవలసిందిగా ఆంధ్రప్రదేశ్‌కు శ్రీ జయప్రకాశ్ విజ్ఞప్తి చేశారు.

దేశం అంతటా రేషనింగ్ ప్రవేశపెట్టడం ద్వారా ప్రస్తుత సంక్షోభ స్థితిని నివారింప చేయవచ్చుకదా అన్న ప్రశ్నకు, "అదిసాధ్యం కాకపోవచ్చు"అని ఆయన జవాబిచ్చారు.

మనకున్న దానిలో కొద్దిగానైనా ఇతరులకు పంచి ఇవ్వడం. పంపిణీలో వ్యవస్థను రద్దుచేయడం ప్రస్తుత పరిస్థితి నివారణకు చాలా దోహదం చేయగలవని తాను అభిప్రాయపడుతున్నట్లు ఆయన తెలిపారు.

బీహార్‌లోని 17 జిల్లాలలోను 14 జిల్లాలు క్షామానికి గురి అయ్యాయని, 7 నుంచి 98 శాతందాకా పంటలు దెబ్బతిన్నాయని ఆయన చెప్పారు.

బీహార్‌లో కాంగ్రెసు మాజీ ముఖ్యమంత్రి ఒక్కడు మాత్రమే అక్కడి దుర్భర పరిస్థితుల నివారణపట్ల ఆసక్తికలిగి వుండేవారని, కాని, ఆయన సహోద్యోగ మంత్రులకు అట్టి ఆసక్తి వుండేదికాదని. ఇప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి తదితర మంత్రులు కూడా క్షామ నివారణపట్ల ఆసక్తి కలిగివున్నారని. అనర్హులైన వారు వారు గెలవలేదన్నారని శ్రీ జయప్రకాశ్ విశదం చేశారు.

ప్రతి జిల్లాలోను అమలుజరుగుతున్న సహాయక చర్యలను ఒక్కొక్క జిల్లాకు ఒక్కొక్క మంత్రి చొప్పున మే ఒకటవ తేదీ నుంచి పర్యవేక్షిస్తానని ఆయన తెలిపారు.

మరొక ప్రశ్నకు జవాబుగా తగినంత సహాయాన్ని అందివ్వడంలేదని కేంద్రప్రభుత్వాన్ని బీహార్ ముఖ్యమంత్రి నిందించినప్పటికీ తాను చేయగలిగినదంతా కేంద్రం చేస్తున్నదనే విశ్వాసం తనకు కలిగినదని శ్రీ జయప్రకాశ్ చెప్పారు. నేలకు రెండు లక్షల యాభైవేల టన్నుల చొప్పున ఆహార ధాన్యాలను బీహార్ సరఫరా చేస్తున్నదని. అయితే బీహారీలు ప్రతివెలా మూడు లక్షల టన్నుల ఆహారధాన్యాలు కావలసినవని అయిన తెలిపారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ రాష్ట్రవ్యవసాయ మంత్రి శ్రీ వి తిమ్మారెడ్డిని లుసుకొని. బీహారుకు తగినన్ని ఆహార ధాన్యాలు సరఫరా చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కి సహాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.



ఢిల్లీలో ఎగుమతులు దిగుమతుల సలహా సంఘం సమావేశంలో కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ దినేష్‌సింగ్ (ఎడమనుంచి మూడవ వ్యక్తి) ప్రసంగించారు. ఆయనకు ఎడమ పక్క కేంద్ర మంత్రులు డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు, డాక్టర్ చెన్నారెడ్డిలను చూడవచ్చు

విదేశాంగ విధానం అర్థంకాలేదు

శ్రీ జయప్రకాశ్ సమ్మె

హైదరాబాద్ ఏప్రిల్ 27— భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధానం అర్థరహితంగా, అయోమయంగా వున్నదని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న ఇక్కడ అన్నారు.

"చైనా దురాక్రమణ. అమెరికాతో అలీన విధానం" అన్న పద్దతులేవో ప్రభుత్వం మాట్లాడుతున్నదనీ, విదేశాంగ విధానం అంటే ఇదేనా అని అయన ప్రశ్నించారు.

చైనాను నిలదీయడానికి అమెరికా, రష్యాల నుంచి అణ్వస్త్ర రక్షణ కవచాన్ని పొందడానికి ప్రయత్నం జరుగుతున్న సంప్రదింపులు మన దేశాన్ని ఎక్కడకు తీసుకుపోతాయో తెలియదని అయన అడిగారు.

ఈ రెండు అగ్రరాజ్యాలు మన దేశంలో స్థావరాలను కోరవచ్చు. అట్టి ప్రతిపాదనలో

ఎన్కౌంటర్ రద్దు ప్రతిపాదనకు అన్నాదురై విముఖత

మద్రాసు, ఏప్రిల్ 27— మద్యనిషేధం సాంఘిక ప్రయోజనకరమైనదని తాను భావిస్తున్నానని. అందువల్ల అసెంబ్లీలో మద్యనిషేధాన్ని అమలు జరగేటట్టు కేంద్రం తగిన చర్యలు తైకొనాలని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్ అన్నాదురై నిన్న పత్రికలవారికి తెలిపారు.

మద్యనిషేధం అద్దుకు అమలు ప్రతికూల్యాన్ని పరిస్తూ, ప్రజలు పన్నుల్లో దురలవాట్లను గురించి సమాలో చూడవలసిన మద్రాసు ప్రజలకు ఎక్కువగా తెలియదని శ్రీ అన్నాదురై చెప్పారు. మద్య నిషేధం రాష్ట్రంలో అమలు చేయడం దాని పరిణామాలు తెలుసుకోవడానికి ఇదొక ప్రయోగం అవుతుందని. తన అభిప్రాయంలో తప్పు అని అసత్యంగా నిరూపణ అయితే తప్పకుండా దాని అమలు నిలిపివేస్తానని అటువంటి జుగుప్సాకరమైన దృశ్యాలు ఇక కొనసాగించడం తనకిష్టంలేదని శ్రీ అన్నాదురై చెప్పారు

సముద్రాలలో మందుగనులను నిర్మూలించగల ప్రథమ భారతీయ నౌక "భత్కల్"

బొంబాయివద్ద జలప్రవేశోత్సవం

న్యూఢిల్లీ ఏప్రిల్ 27 భారత నౌకాదళపు మందుగనులను తుడిచివేసే కొత్త నౌక ఐఎన్ఎస్ "భత్కల్"ను బొంబాయిలోని మజగాన్ డాక్ వద్ద జలప్రవేశోత్సవం జరిగింది.

ఈ నౌక జలప్రవేశోత్సవాన్ని నౌకాయాన్ తరణ విభాగం డైరక్టర్ జనరల్ రియర్ అడ్మిరల్ పి కె ముఖర్జీ సరియజీ అమృత ముఖర్జీ నిన్న చేశారు.

"భత్కల్" నౌక మజగాన్ డాక్‌లో నిర్మింపబడి దీ ఇ. తీరప్రాంత జలాలలోని గనులను తుడిచివేయగలదు. భారత దేశంలో ఇటి నౌక నిర్మింపబడడం ఇదే ప్రథమం, రేపులు ఇతర తీరజలాలలో శత్రునౌకలు పాతే మందు గనులను తొలగించడాన్ని ఇది ప్రధానంగా నిర్వర్తిస్తుంది

ఈ నౌక పూర్తిగా కర్రతో నిర్మింపబడింది. అయస్కాంతీకరణకు లోనుకాకుండా వుండేవిధంగా ఈ నౌకను తయారు చేశారు. ఇది యాంటిమాగ్నటిక్ కాపుమందు గనులు దీనిని ఆకర్షించలేవు దీనిలో నౌక రక్షణకై తేలికరకం ఆయుధసామగ్రి మందుగనుల తుంచివేతకు అవసరమైనఇతర ఆధునిక పరికరాలు ఉన్నాయి

మూడవ ఎలెక్ట్రానిక్స్ ఫ్యాక్టరీ స్థాపన అవశ్యకత

డాక్టర్ భగవంతం వివరణ

బెంగుళూరు ఏప్రిల్ 27— ప్రభుత్వ రంగంలో మూడవ ఎలెక్ట్రానిక్స్ ఫ్యాక్టరీని స్థాపించాలని భారత్ ఎలెక్ట్రానిక్స్ సంస్థ ప్రభుత్వానికి సూచించినట్టు ఆసంస్థ డైరెక్టర్ల బోర్డు చైర్మన్ శ్రీ భగవంతం నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

అయితే ఈ మూడవ విభాగం ఎక్కడ నెలకొల్పబడాలనే విషయాన్ని మాత్రం ఆయన వివరించలేదు. ఈ విభాగాన్ని అధ్యయనభివిలో దేశ రక్షణ పారిశ్రామికరంగాలు చాలావరకు తీర్చగలదని అయన చెప్పారు.

బెంగుళూరులోని భారత ఎలెక్ట్రానిక్స్ రెండు, మూడు రకాల రాడార్లను ఉత్పత్తి చేస్తున్నట్టు ఇవి పూర్తిగా స్వదేశ పరికరాలతోనే రూపొందించబడినట్టు వీటిని పరీక్షించగా విదేశపు రాడార్లకంటె మెరుగుగా వున్నట్టు తేలిందని శ్రీ భగవంతం చెప్పారు.

రక్షణ మంత్రిత్వశాఖ అయిదు కోట్ల రూపాయల విలువగల ఈ రాడార్లకోసం ఆర్డరు పంపిస్తే, రాడార్ల ఉత్పత్తిలో స్వయంసమృద్ధి ఇంకా సాధించవలసి వున్నట్టు అయన వివరించారు.

రైఫిల్ షూటింగ్ పోటీలు

జనరల్ కుమారమంగళం అధ్యక్షతన నిర్వహణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 27— ఆంధ్రప్రదేశ్ షూటింగ్ అసోసియేషన్ నిర్వహించిన అఖిల భారత ఏరియా రైఫిల్ షూటింగ్ పోటీలకు సర్వసేనానిజనరల్ పి. పి. కుమారమంగళం అధ్యక్షత వహించారు. ఈ పోటీలు నిన్న ఇక్కడ జరిగాయి

ఆంధ్రప్రదేశ్ మాజీ గవర్నర్ శ్రీ ఎ. రామకృష్ణరావు ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించారు

రైఫిల్ షూటింగ్‌లో మహిళలకు, యువతులకు శిక్షణ ఇస్తున్నందుకు కృతజ్ఞతను శ్రీ కుమారమంగళం ప్రకటించారు

ఉపప్రధానితో ఆస్ట్రేలియా గవర్నర్ జనరల్ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27— ఆస్ట్రేలియా గవర్నర్ జనరల్ లార్డ్ కెవిన్ నిన్న ఉదయం భారత ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్‌ను కలుసుకున్నారు

ఆయన తర్వాత రాజఘాట్‌ను, శాంతివనాన్ని, నెహ్రూ స్మారక మ్యూజియంను దర్శించారు

సంపన్న పసిఫిక్ దేశాల మధ్య వాణిజ్యాభివృద్ధి

వర్ధమాన దేశాలకు జపాన్ ఆర్థిక, సాంకేతిక సహాయం చేయగలదు

టోక్యో, ఏప్రిల్ 27—

పసిఫిక్ ప్రాంతంలోని అయిదు సంపన్న దేశాల మధ్య వ్యాపారాన్ని ప్రోత్సహించే నిమిత్తం జపాను నిన్న ఒక కొత్త వ్యవస్థను ఏర్పాటుచేసింది

ఈ వ్యవస్థకు "పసిఫిక్ ప్రాంత ఆర్థిక సహకార సంఘం" అని పేరుపెట్టారు. జపాను, ఆస్ట్రేలియా న్యూజిలాండ్ అమెరికా కెనెడా దేశాలకు దీంట్లో సభ్యత్వం ఉంది.

ఈ దేశాలకు సంబంధించిన వాణిజ్య పత్రాల సమావేశం ఒకటి నిన్న ఇక్కడ జరిగింది. ఈ సమావేశంలో పై చెప్పబడిన దేశాలమధ్య వాణిజ్యాభివృద్ధి చేయాలని నిర్ణయించబడింది

ఈ సమావేశానికి కెనెడా హాజరుకాలేదు. అమెరికా ఒక ఎత్తీలుకుని ఏ పింది పసిఫిక్ దేశాల వ్యవస్థను నిర్మించాలనే నిర్ణయాన్ని మిగతా మూడు దేశాలే తీసుకున్నాయి.

ఇటీవల టోక్యో జరిగిన సదస్సు సమావేశంలో వర్ధమాన దేశాలమధ్య ఏర్పడే వాణిజ్య సమస్యల పరిష్కారానికి ఒక ఆసియా వాణిజ్య సమావేశం జరగాలని ఆసియా దేశాలు చేసిన ప్రయత్నాలు ఈ మూడు దేశాలు తీవ్రంగా వ్యతిరేకించాయి.

"పసిఫిక్ యుగం" అరభిప్రాయాలు విన్నిటి సమావేశంలో జపాన్ వాణిజ్య పత్రాలు చెప్పారు.

జపాన్ వాణిజ్యపత్రాల ప్రతినిధి మాట్లాడుతూ రక్షణలో పసిఫిక్ ప్రాంతం ఎక్కువ ప్రాముఖ్యం వహించలేదని అన్నారు అట్లాంటిక్, మధ్యధరా సముద్రం ప్రాంతాల దేశాలని కేంద్రీకరించి ఇది సిద్ధమైనదని అయన అన్నారు. పసిఫిక్ ప్రాంతంలో వున్న అనిశ్చితత, దీనిని అవరించిన మూడ్రైల్యాం అవరిమితమైనదని అయన అన్నారు.

పసిఫిక్ ప్రాంతంలోని పెనుకలిడిన దేశాలకు ఆర్థిక, సాంకేతిక సహకారం అందజేయడం కూడా ఈ వ్యవస్థ ఉద్దేశ్యమని తెలుస్తున్నది

షేక్ అబ్దుల్లా విడుదల కోరుతూ జయప్రకాశ్ విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 27— షేక్ అబ్దుల్లాను వదుల చేయాలని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విజ్ఞప్తిచేశారు. కాశ్మీర్ సమస్యా పరిష్కారం లో షేక్ అబ్దుల్లా అగ్ర పాత్రవహించగల వన్నారు.

పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో మాట్లాడుతూ పనలో చాలమంది అనగా కాశ్మీర్ సమస్యే లేదని భావిస్తూ వుంటారు. వారం ఇప్పటి పరిస్థితులలాగా ప్రవర్తిస్తున్నామేమో అని భయపడుతున్నానని శ్రీ జయప్రకాశ్ అన్నారు

కాశ్మీరు ప్రజలు కొద్దికాలం క్రితం అబ్దుల్లాను శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కలుసుకున్నారు

బీహార్‌కు సహాయం

క్షామానికి గురి అయిన బీహారుకు సహాయం చేయడానికి సరిపడిన తోడ్పాటు తగ్గుతున్న ఏకైక దేశాలు మూడుమాత్రమే కాదని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అన్నారు.

బీహార్ క్షామానికి సహాయం చేయవలసిందిగా చేసిన విజ్ఞప్తిని ప్రజలు బాగా స్పందించారని ఇచ్చారని ఆయన రోటరీ క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు

సాధారణంగా పరాభాలు, అంటువ్యాధులు ప్రత్యేకంగా వస్తాయి, ఆహారధాన్యాలు పరాభాలుగా ఇవ్వవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఆయన విజ్ఞప్తిచేశారు.

నాలుగు కోట్ల బీహారీ ప్రజల అవసరాలు చాలా ప్రత్యేకమైనవని. ఈ కారణంచేత అందిన సహాయం అంతా సముద్రంలో ఒక చిన్న నీటి బిందువులా వున్నదని ఆయన అన్నారు.

"బీహార్ క్షుధార్తులకు విరాళాలివ్వండి"

మత సంస్థలకు భారత సాధు సమాజ్ విజ్ఞప్తి

హరిద్వార్ ఏప్రిల్ 27 బీహార్ ఉద్భవితుల సహాయార్థ విరాళాలు ఇవ్వవలసిందిగా దేశంలోని మత సంస్థలకు భారత సాధు సమాజ్ విజ్ఞప్తి చేసింది

మూడు కోట్ల పాటుజరిగిన సాధుసమాజ్ సభలు ఈ సంవత్సరం ఇక్కడ సమాప్తమయ్యాయి. ఈ సందర్భంలో సమాజ్ ప్రతినిధులకి ఒక విజ్ఞప్తిచేస్తూ సాంఘిక సంక్షేమ కార్యకలాపాలలో సాధువులకు శిక్షణ ఇవ్వవలసి అయిదు లక్షల రూపాయల నిధిని ఏర్పాటు చేయవలసిందిగా సూచించింది.

గోధనం పూర్తిగా నిషేధించబడడం చాలని ఈ మహాసభ కోరింది పూర్తి జగద్గురు శంకరాచార్య ఈ సభలో ప్రసంగించారు

గ్రామోద్యోగ వ్యవస్థ భద్రతకు చర్యలు

తమతో సంప్రతించవలెనని ప్రభుత్వానికి విశాఖ సభ విజ్ఞప్తి

గ్రామీణ వ్యవస్థలోనే మార్పులను సాధించవలసి వున్నదని రెవిన్యూమంత్రి వి. బి. రాజు ప్రసంగం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విశాఖపట్నం, ఏప్రిల్ 27—

గ్రామోద్యోగ వ్యవస్థ భవిష్యత్తు, దాని భద్రత చర్యలను గురించి తమతో సంప్రతించవలెనని మొన్న ఇక్కడ జరిగిన క్షత్రియ సంఘం 28వ వార్షికమహాసభ ప్రభుత్వానికి సూచించినది

సుప్రసిద్ధ కొద్దితీర్పు నిమ్మట గ్రామోద్యోగ వ్యవస్థ, ఉద్యోగ ప్రతిపత్తి పేదలు బాధితులయ అనందిగ్ధం విస్తరించి ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని నివారించడంలో గ్రామోద్యోగులు అనేక కష్టనష్టాలకు గురవుతున్నారని. కనుక తమ సంఘం తో సంప్రతించిన నిమ్మట చట్టాని రూపొందించవలెనని వారు కోరారు

ఇన్సెంటివ్ కమిటీ సిఫారసులను పరిశీలించి గ్రామోద్యోగులకు మంజూరుచేసిన కార్యాచరిక సహాయం. మూలధనాలు 1962 జనవరి ఒకటవ తేదీ నుంచి కలుపవలెనని కూడా తీర్మానించారు. ప్రస్తుతం పన్నెండు కోట్లలో 1404 ఉత్పత్తి ప్రకారం కార్యాచరిక గా చేస్తున్న గ్రామోద్యోగులను వెంటనే విరమింపజేస్తూ ఉత్పత్తి ఇప్పించవలసినదిగా సభలో అభ్యర్థించారు.

వంచాయితీల వశంచేసిన బందెలదొడ్డి నిర్వహణను తిరిగి తీసుకోవలేకుండా గ్రామోద్యోగుల ఆధీనం చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు

గోదావరి జిల్లా "బెల్ట్ మెంటు టాక్సు" రైతులనుంచి వసూలు చేయడానికి వీలుగా తయారు చేసి, కొయింటు ఎట్టాలు విడదీయడానికి వీలుమించిన ఉద్యోగులకు కొయింటు పటాల ఏమాచారం తయారుచేసి ఇవ్వడానికి, కొయింటు ఎట్టాలలోగల అసామీదార్లు వారి పర్వేనెంబర్లు, విస్తీర్ణం హద్దులతో సహా డిక్రీరేషన్ దాఖలు ఇస్తేనే కాని, తయారు చేయడానికి వీలువదదని అన్న షరతులతో డిక్రీరేషన్ ఇస్తేనే ఎర్పాట్లు చేయుంచవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ అటి ఉత్పత్తులు ఇచ్చే పర్యంతం గ్రామోద్యోగులను వత్తిడి చేయకుండా, స్థానికాధికారులకు అడ్డాలు జారీ చేయుంచవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

సభకు ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామోద్యోగ బోర్డు చైర్మన్ శ్రీ భట్టం శ్రీరామమూర్తి అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ స్వాగతం పలికి మంత్రికి సన్మానపత్రం సమర్పించారు.

మంత్రి ప్రసంగం

రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు సభను ప్రారంభిస్తూ గ్రామోద్యోగుల వ్యవస్థ మొగలీ సామ్రాజ్యం మొదలు ఇప్పటి వరకు పరిపాలనలో ఎన్ని మార్పులు వచ్చినప్పటికి చెక్కుచెదరలేదని. ఇటీవల సుప్రీం కోర్టు జారీ చేసిన తీర్పును కరావహించవలెనని, దీని వలన తెలంగాణా ప్రాంతంలో కొంత సందలనం జరుగుతుందనని గ్రామోద్యోగులు వారి విధిని నిర్వహిస్తూ సరయిన లక్ష్యాలను తయారు చేయవలెనని అభిలాషించారు.

గ్రామాలకు కావలసిన వికాసం అభివృద్ధి గ్రామీణ వ్యవస్థలోమార్పు ఈ ఇరవై సంవత్సరాలనుంచి ఏమీ కనబడడం లేదని. దీనికి కారణం గ్రామాలనుంచి ప్రజలు పట్టణాలకువెళ్ళి పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నించడమే అని, గ్రామీణ వ్యవస్థలో కొన్ని మార్పులు రావలెనని మంత్రి సూచించారు.

నాలుగేడు పంచాయతీలకు కలిపి ఒక ఎగ్జిక్యుటివ్ అధికారిని నియమించి ఆయన ద్వారా శిక్షణలో వసూలు చేయించడం, గ్రామాభివృద్ధి పనులు జరిపించడం సమంజసమని శ్రీ రాజు సూచిస్తూ, ఈ మార్పులు చేసే ఎద్దతిలో గ్రామోద్యోగుల దృక్పథం కాలక్రమేణా మార్పు చెందవలసి వుంటుందని. ఇటువంటి మార్పులు చేసే పక్షంలో గ్రామోద్యోగుల సలహాలను తీసుకోంటానని అన్నారు.

శ్రీ భట్టం శ్రీరామమూర్తి మాట్లాడుతూ గ్రామాదికారులు వారి గ్రామాలను దాగు చేసుకోవలెనన్నారు. శాసనసభ్యులు శ్రీ నిట్టల సోమయాజులు ఉపన్యసిస్తూ గ్రామోద్యోగులకు "హెడ్ హాక్ లేపి" ఇవ్వవలెనన్నారు.

శ్రీయుతులు ఎస్. ఆర్. బి. ఎస్. అప్పలనాయుడు, జి. నాగేశ్వరరావు, కె. పరిపూర్ణదాసు బి. వి. రత్నం కూడా సభలో ప్రసంగిస్తూ కొన్ని సూచనలు చేశారు.

అంతకుముందు రెవిన్యూమంత్రి టౌను హాలులో యువజన కాంగ్రెసు సభ్యుల సమావేశంలో పాల్గొంటూ సంస్థను పటిష్టం చేయవలెనన్నారు శ్రీ ఆర్ధ్యుల అప్పారావు స్వాగతం పలికారు.

వచే సంవత్సరం జనవరి 12వ తేదీన మద్రాసులో జరుగనున్న భారత అంతర్జాతీయ వ్యాపారం, పారిశ్రామిక ప్రదర్శనలో పాల్గొనడానికి ఇప్పటికి 12 దేశాలు అంగీకరించినట్టు మద్రాసు వార్త.

మురార్జి వివరణ

(1వ పేజీ తరువాయి)

లందు దేశ ఆర్థిక పరిస్థితి ప్రభుత్వ కార్యిక, ఎగుమతి విధానాలు దర్శించబడినాయి

ఆర్థిక రంగంలో సంస్కరణలను ప్రవేశపెట్టడంద్వారా పారిశ్రామిక ఉత్పత్తిని పెంచుటకు దర్శనలను తీసుకొనవలసి, ఉత్పత్తి రంగంపై అనవసరమైన కంట్రోళ్ళను తొలగించాలనీ శ్రీ సోమాని కోరారు. మనదేశంలో ప్రపంచంలోని ఇతర రాజ్యాలకన్నా కార్పొరేట్ పన్ను అధికంగా ఉన్నదన్నారు. గత సంవత్సరం ప్రవేశపెట్టిన పరిశ్రమలలో పరిశీలనం తగ్గించాలని సూచించారు. ఉత్పత్తుల పెరుగుదలకు పూర్తి అవకాశాలను కల్పించడంద్వారా ప్రభుత్వ ఆదాయం కూడా మున్ముందు పెరగగల్గుతుందని శ్రీ సోమాని అన్నారు.

వ్యవసాయ ఉత్పత్తిని హెచ్చించే విధంగా ఆర్థిక వ్యవస్థను మార్పు చేయాలని వ్యవసాయాన్ని కూడా ఒక పరిశ్రమగా గుర్తించి అదుపుకి పద్ధతులలో వ్యవసాయ ఉత్పత్తులను అభివృద్ధిపరచాలని, ఈ క్రమంలో వ్యవసాయ కమతాలపై విధించిన గరిష్ఠ పరిమితులను సవరించాలని శ్రీ సోమాని సూచించారు.

జాయింట్ స్టాక్ కంపెనీలు భారీ వ్యవసాయాన్ని జరిపే విధంగా రైతుల హక్కులకు భంగంరాని విధంగా భూములను మార్పుచేసుకునే అవకాశాలను సృష్టించాలని కూడా సోమాని కోరారు. ఈ విధంగా భూములు ఉపయోగించుకొని సాధ్యమైన పెరుగుతుందన్నారు. లాభసాటిలేని భూములను చేర్చి పెద్ద కమతాలుగా మార్చవచ్చని. త్వరిత కాలంలో ఆహార స్వయంసమృద్ధిని సాధించవచ్చని సోమాని అన్నారు.

కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో పాఠ్యగ్రంథాల తయారీకి బృహత్ పథకం అమలు

—బుక్ డెవలప్‌మెంట్ బోర్డు సిఫారసు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27—

పాఠ్య గ్రంథాల తయారీకి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల స్థాయిలలో పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని జాతీయ పుస్తక అభివృద్ధి బోర్డు సిఫారసు చేసింది

తమ మాతృభాషలో తగిన పాఠ్యగ్రంథాలను రచించ వలసిందిగా దేశంలోని పండితులను, ప్రత్యేక నిపుణులను కోరాలని మొన్న సాయంత్రం ఇక్కడ జరిపిన మొదటి సమావేశంలో బోర్డు సూచించింది

బోర్డు సభ్యులను కలుసుకున్న కేంద్ర విద్యామంత్రి డాక్టర్ త్రిగుణ్‌సేన్ ఈ సూచనను ఆమోదించారు. అన్ని అధికారిక భారతీయ భాషలను శీఘ్రగా అభివృద్ధి చేయవలసి అవశ్యకతను గురించి డాక్టర్ శ్రీ త్రిగుణ్‌సేన్ నొక్కిచెప్పారు

బోర్డు చైర్మన్ శ్రీ రమేష్ భావరీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

సహకార ప్రాతిపదికపై పుస్తకాల ప్రచురణ, ప్రతిపాదిత ఆర్డరీని హెచ్చించడంయన్నగు పెక్షువర్యలనుకూడా బోర్డుసిఫారసు చేసింది.

ప్రయివేటు, పబ్లిక్ రంగాలలో కూడా ప్లానింగ్ వారి శిక్షణ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించే నిమిత్తం వీటిలోపాటు మరికొన్ని సూచనలను కూడా బోర్డు చేయడం జరిగింది.

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వంటి సంస్థలు సమకూర్చే సౌకర్యాలను లైబ్రరీల వినియోగానికి పెద్దఎత్తున పుస్తకాల సమీకరణకు వినియోగించాలని కూడా బోర్డు సిఫారసు చేసింది.

ఈ రంగంలో ప్రభుత్వ కార్యక్రమాలను అభివృద్ధి చెందించవలసిన అవశ్యకతను గురించి కూడా బోర్డు నొక్కిచెప్పింది.

పాఠ్యపుస్తకాల తయారీని ముఖ్యంగా యూనివర్సిటీ స్థాయిలో బోర్డు అంగీకరించింది

అన్ని భాషలలోను విరివిగా పుస్తకాలను తయారు చేయాలని. అవిధంగా చేసే పక్షంలో అన్ని స్థాయిలలో ప్రాంతీయ భాషలలోనే విద్యాబోధన చేసే ఎత్తడం సత్వర అమలుకు దోహదం కాగలదని విద్యామంత్రులకు డాక్టర్ త్రిగుణసేన్ విజ్ఞప్తి చేశారు.

ప్రాంతీయ భాషల అభివృద్ధికి అవసరమైన నిధులను అన్ని రాష్ట్రాలకు సమపాళ్ళలో పంచడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేయగలదని డాక్టర్ త్రిగుణ్‌సేన్ తెలియజేశారు.

అర్థిక, సాంఘిక, విద్యా రంగాలలో పుస్తకాలు కీలకపాత్ర వహిస్తాయని వివిధ రంగాలలో పుస్తకాలతయారీలక్ష్యించినన్న కొద్ది సంవత్సరాల కాలంలో సాధించబడి గలదని బోర్డు వివరించింది.

పుస్తకాల అభివృద్ధికి దశలవారీ కార్యక్రమాలు రూపొందించడానికి ఒక పరిశీలన బృందాన్ని బోర్డు ఏర్పాటుచేస్తున్నది. వివిధరంగాలకు సంబంధించిన పుస్తకాల తయారీకి నిర్దేశించిన లక్ష్యాల సాధనకు అవసరమైన చర్యలను కూడా ఈ బృందం సూచిస్తుంది.

తమ కార్యక్రమాలలో అవసరమైన సమన్వయానికి గైకొనవలసిన చర్యల గురించి సూచించే నిమిత్తం ప్రస్తుతం దేశంలో పుస్తకాల ఉత్పత్తి రంగంలోని స్వతంత్ర ప్రతిపత్తి సంస్థల కార్యక్రమాలను గురించి ఈ బృందం పరిశీలన జరుపుతుంది.

కొమరోవ్ స్మృతి: రాష్ట్రపతి సంతాప ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27— సోవియట్ రోదసీ యాత్రికుడు వ్లాడిమిర్ కొమరోవ్ మృతిపై రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ సంతాపాన్ని ప్రకటించారు.

ఒక సంవత్సరంలో డాక్టర్ రాధాకృష్ణన్ సోవియట్ రోదసీ యాత్రికుడు వ్లాడిమిర్ కొమరోవ్ మరణాన్ని తన సంతాపం అదురు పాటును కల్గించినదని తెలిపారు. శ్రీమతి కొమరోవ్‌కు వారి సంతానానికి రష్యా నోవర ప్రజలకు కలిగిన నష్టానికి తమ విచారాన్ని వ్యక్తంచేశారు.

జపాన్ సంతాపం

టోకియో, ఏప్రిల్ 27— సోవియట్ రోదసీ యాత్రికుడు కొమరోవ్ మృతిపై జపాన్ నిన్న సంతాపాన్ని ప్రకటించింది.

జపాన్ సోషియోలజీ యువజన మిత్రోత్సవాలకి గత సంవత్సరం కొమరోవ్ హాజరయినారు.

మద్రాసు సివిల్ సప్లయిస్ కమిషనరు శ్రీ ఎం. వి. కార్తికేయన్ ఆహార ధాన్యాలకు సంబంధించిన పనులను గురించి సివిల్ సప్లయిస్ అధికారులతో తిరుచిరాపల్లి కలక్టరేట్ వద్ద చర్చలు జరిపారు.

గౌతమిలో బియ్యం గోదాములు

దొంగ సిల్వర్ పట్టిపేతకై పోలీసుల దాడి

గౌహతి, ఏప్రిల్ 27— గౌహతిలోని మూడు బియ్యం గోదాములను పోలీసులు నిన్న దాడిచేసి భారత రక్షణ చట్టం క్రింద నలుగురి దగ్గర నిల్వలు కలిగివున్నందుకు ఇద్దరిని అరెస్టుచేశారు.

ఈ ఎమ్మెస్ కియ్యార్సు ప్రభుత్వం సమ్మతి లేకుండా బియ్యం కల్గి వున్నారు

సబయి కాబ్ డిప్యూటీ సైకిల్ శ్రీ జి చోరా ఆదేశాలు మేరకు జరిపిన దాడిలో ఒక గోదాములో 189 బస్తాలు బియ్యం, మరొక గోదాములో 30 బస్తాల బియ్యం పట్టుబడినవి.

శ్రీ శేలం సిద్ధారెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 27— సిటీ పాడుదల మంత్రి శ్రీ శేలం సిద్ధారెడ్డి 28వ తేదీన కోటపహాడ్ సమీప ప్రాంతాలలో పర్యటిస్తారు 29వ తేదీన నల్లగొండ జిల్లా సిటీ పాడుదల కార్యక్రమాలను గురించి అధికారులతో సమీక్ష జరుపుతారు. అనంతరం నల్లగొండ వద్ద దరిలు జరుపుతారు. తరువాత ఆయన విజయవాడ వెళతారు

30వ తేదీన కృష్ణా జిల్లాలోని కొండపలో పేరుకుపోయిన మట్టిని తీసివేసే పనులను గురించి, కాసన పనులు, కాసన పనులు తదితరాలు అధికారులతోను సమీక్ష జరుపుతారు తరువాత ఆయన పెదగొన్నపల్లి వెళతారు. ఆయన ఇక్కడకు తిరిగి వస్తారు.

వర్గీకృత ప్రకటన

టెండరు నోటీసు

పీరోలు గ్రామ పంచాయితీ

జి॥ వరంగల్ మండలం కా॥ మహబూబాబాద్‌లో పీరోలు గ్రామ పంచాయితీ కార్యాలయము నిర్మాణము కొరకు టెండర్లు దినాంక 1-5-1967 న 3 గంటల వరకు గ్రామపంచాయితీ కార్యాలయములో దరిఖాస్తులు తీసుకొనబడును. యితర వివరము పంచాయితీ కార్యాలయములో పొందగలరు. అదే రోజున 4 గంటలకు టెండర్లు తెరువబడును

సర్పంచ్

గుంటూరు వార్తలు

శ్రీ కాశీ కృష్ణాచార్య మృతికి మున్సిపల్ కౌన్సిల్ సంతాపం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు ఏప్రిల్ 27— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆస్థాన కవి అవధాన కోకిల మహామహోపాధ్యాయ శ్రీ కాశీ కృష్ణాచార్య మృతికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తూ స్థానిక మునిసిపల్ కౌన్సిల్ వారు మొన్న సాయంత్రం జరిపిన అత్యవసర సమావేశంలో తీర్మానించారు.

మునిసిపల్ వైస్-చైర్మన్, శాసన సభ్యులు శ్రీ శనక్కాయల అంకమ్మ సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ కాశీ కృష్ణాచార్య ప్రతిభా విశేషాలను ప్రశంసిస్తూ శ్రీయుతులు చావలి సూర్యనారాయణ, వై. తిరుపతయ్య, ఎం. ఎ. సలాం ప్రభృతులు ప్రసంగించారు.

కృతి సమర్పణ

మొన్న సాయంత్రం లక్ష్మీపురంలో డాక్టరు కె. సదాశివరావు స్వగృహంవద్ద జరిగిన సాహితీ సదస్సు సమావేశంలో "కృష్ణావర్తము" కృతి సమ్పుటోత్సవం నిరాడంబరంగా జరిగినది. సభకు రిటైర్డు జిల్లా జడ్జీ శ్రీ తేళ్ళ కృష్ణమ్మ చౌదరి అధ్యక్షత వహించారు.

"కృష్ణావర్తము" కృతికర్త శ్రీ బోదేపూడి వెంకటరావు "సాహితీసదనం" వ్యవస్థాపకులు డాక్టర్ సదాశివరావుకు తమ కావ్యాన్ని అంకితం ఇస్తూ డాక్టరు దంపతుల గుణగణాలను సాహిత్యాభిమానాన్ని ప్రశంసించారు. డాక్టరు సదాశివరావు కావ్యాన్ని పీఠికరించి, వాస్తవిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ "కృష్ణావర్తము"ను శ్రీ బోదేపూడి రచించారని వీరు పాతికొత్తరను పరిశీలన చేస్తారని ఆయన ప్రతిభా విశేషాలను శ్లాఘించారు.

కొలంక శ్రీ కొల్లా శ్రీకృష్ణారావు స్వాగతం చెప్పారు. శ్రీ డి. బాపయ్య చౌదరి కృతజ్ఞాభివందనంతో సభ ముగిసినది.

సాహిత్యోపన్యాసం

డాక్టరు కె. సదాశివరావు స్వగృహంలో రిటైర్డు జడ్జి శ్రీ తేళ్ళ కృష్ణమ్మచౌదరి అధ్యక్షతన జరిగిన సాహితీసదస్సు సమావేశంలో సుప్రసిద్ధ విద్వత్కవులు శ్రీబోదేపూడి వెంకటరావు "సూనార్యుని శృంగారరీతులు" అనే అంశంగురించి ప్రసంగించారు. రసపోషణ ఈ విధంగా ఉండవలెనని ప్రాచీనాలంకారికులు వర్ణించిన హద్దులను ప్రఖండకవులు ఉల్లంఘించరాదని, కాని, మూరనశృంగారం ఇలా వుండవలెననడమేగాక ఇలావుంటుందని అని చూపించారని ఆయనతెలిపారు. శ్రీ జమ్మలమడక మాధవరామశర్మ ప్రసంగిస్తూ, కవులు కథా లిఖనాన్ని మాత్రమే మూరన ప్రదర్శించారని, "ప్రభావతీ ప్రద్యుమ్నము" మాత్రం లక్షణ పరిజ్ఞానానికి అనుకూలంగా ఉన్నదని, "కళాపూర్ణోదయం" రస భరితమైన కావ్యం అని అన్నారు.

డాక్టరు జి. వి. కృష్ణారావు కళాపూర్ణోదయంపై వచ్చిన విమర్శలకు ప్రత్యుత్తరమిస్తూ "కథ చాల క్లిష్టమైనది. అది అర్థమైతేనే విశేషాలు చెప్పుకొనవచ్చు సంస్కృత, పాశ్చాత్య ప్రబంధాల పరిశీలనానంతరం మొత్తం సాహిత్యంలో కథ చెప్పగలిగిన యోగ్యత ఉన్నవారిలో వాల్మీకి, వ్యాస, బృహత్కథా రచయిత తరువాత మూరనయే కనుపిస్తాడు" అన్నారు.

"కళాపూర్ణోదయం" నామకరణలోనే మూరన ప్రతిభ గోచరిస్తుందని "శ్రీ స్ఫూర్తి" టి. భాస్కరరావు, మూరన వ్రతిభా విశేషాలను శ్లాఘించారు శ్రీమతి గూడూరి కస్తూరిబాయి కూడా ప్రసంగించిన పిదప శ్రీ బాపయ్య చౌదరి కృతజ్ఞతాభివందనాలతో సభ ముగిసినది.

బిరుద ప్రదానం

ఇక్కడి కొత్తపేట నివాసి కల్యాణ సేవాసమితివారు శ్రీ దాసరి బ్రాహ్మణయ్య చౌదరికి "కవిన్యాస కేసరి" అనే బిరుదును ప్రదానం చేశారు. సభకు మధ్య శ్రీ పశ్చిమ పూర్ణ ప్రజ్ఞాధ్యక్షుల అధ్యక్షతన వహించారు. మునిసిపల్ కౌన్సిల్ వైస్-చైర్మన్, శాసన సభ్యులు శ్రీ శనక్కాయల అంకమ్మ అధ్యాత్మిక తత్త్వ ప్రచారానికి నిరంతరం కృషి చేసిన శ్రీ బ్రాహ్మణయ్య చౌదరికి "కవిన్యాస కేసరి" బిరుద ప్రదానం చేయవలెనని చేసిన సూచనను సభవారు ఆమోదించారు. శ్రీ డి. సుబ్బారావు నూతన వస్త్రాలతో శ్రీ బ్రాహ్మణయ్యను సత్కరించారు.

సభాధ్యక్షులు శ్రీ పూర్ణ ప్రజ్ఞాధ్యక్షులు శ్రీ బ్రాహ్మణయ్యకు "కవిన్యాసకేసరి" బిరుద ప్రదానం చేసి ఆశీర్వదించారు. శ్రీ బ్రాహ్మణయ్య ప్రతిభా శేషాను ప్రశంసిస్తూ శ్రీయుతులు కొండవీటి వెంకటకవి, ఉప్పల కొటయ్య ప్రభృతులు ప్రసంగించారు. తమకు జరిగిన సన్మానానికి శ్రీ బ్రాహ్మణయ్య ఉదితరీతిన సమాధానం ఇచ్చారు.

షష్ట్యబ్ద్యుత్సవం

పట్టణ ప్రముఖులు శ్రీ కొత్తమాసు వెంకట సుబ్బారావు షష్ట్యబ్దిపూర్తి ఉత్సవం మొన్న కన్యకా పరమేశ్వరి ధర్మసత్రం గీతా మందిరంలో విద్వత్కవులు మధ్య శ్రీ పశ్చిమ పూర్ణ ప్రజ్ఞాధ్యక్షుల అధ్యక్షతన జరిగినది. కొలంక శ్రీ జమిలి సమ్మాన్దార్ స్వాగతం చెప్పారు.

శ్రీయుతులు మద్ది సుదర్శనం తెలాకుల బాలయ్య, పచ్చిపులుసు సుబ్రహ్మణ్యం, వేమూరి గురువాతం శుష్కపూడి శ్రీరాములు, తెల్లాకుల కోటేశ్వరరావు ప్రభృతులు అనేక మంది శ్రీ సుబ్బారావును నూతన వస్త్రాలతో సత్కరించారు. శ్రీ సుబ్బారావు గుణగణాలను శ్రీయుతులు పానూరి రామయ్య, ఎ. ఎల్. వి. పలపతిరావు, బొరిశెట్టి వెంకట నరసింహారావు, అర్. అంజనేయులు, తెల్లాకుల బాలయ్య మొదలగువారు పద్యగద్యాలతో ప్రశంసించారు.

జ్ఞాన మిత్రబృందంవారు శ్రీ తెల్లాకుల కోటేశ్వరరావు ప్రభృతులు శ్రీ సుబ్బారావుకు సన్మాన పత్రాలను సమర్పించారు. తమకు ఆశీర్వాదం చేసిన కవి, పండితులను శ్రీ సుబ్బారావు దుశ్శాలువలతో సత్కరించి, ఉచిత రీతిన కృతజ్ఞతలు చెప్పారు.

ట్రయినింగ్ స్కూల్ వార్షికోత్సవం

జిల్లా విద్యాధికారి శ్రీ డి. వెంకటస్వామి అధ్యక్షతన ఇక్కడి ప్రభుత్వ పౌర శిక్షణ ట్రయినింగ్ స్కూల్ వార్షికోత్సవం 22 వ తేదీన జరిగినది. స్కూల్స్ గజెటెడ్ ఇన్స్పెక్టర్ శ్రీ కె. రామదాసు సైన్సు ప్రదర్శనను ప్రారంభించారు. శ్రీ ఎం. సుబ్బారావు స్వాగతం చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి కె. సరోజినీదేవి వివేదికను సమర్పించారు. శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి "కరుణశ్రీ" ఉపన్యసించారు. శ్రీమతి డి. వెంకటస్వామి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

అధికారికి వీడ్కోలు

జిల్లా సప్లయి ఆఫీసరు శ్రీ టి. మునిరత్నం చిత్తూరుకు అరి. డి. డి. గా బదిలీ అయినందుకు వారికి సత్కరించి వీడ్కోలు సభ జరిగినది. సోబల్ కళాశాల అభివృద్ధికి శ్రీ రామ్‌సింగ్ చేసిన సేవలను కొనియాడుతూ మరొక తీర్మానంలో అభినందనలను తెలియచేశారు.

ప్రారంభంలో అతిథులకు శ్రీ టి. ఇ. ఎ. ప్రసాదరావు స్వాగతం చెప్పారు. సోబల్ కళాశాల పునరుద్ధరణకై చేసిన కృషికి పూర్వ విద్యార్థులకు, శ్రేయోభిలాషులకు కళాశాల మేనేజింగ్ కమిటీ అధ్యక్షులు రివరెండ్ పాదరీ అనందరావు సామూల్ కృతజ్ఞతలు తెలియచేస్తూ పూర్వపు టొన్నత్యాన్ని పొందేందుగా కళాశాల ఆర్థిక సహాయం చేయవలసిందిగా వారికి విజ్ఞప్తి చేశారు. పాత నోబుల్ కళాశాల ప్రిన్సిపాల్స్, లెక్చరర్లకు శ్రీరామ్‌సింగ్ అభినందనలు తెలియజేశారు.

శ్రీ వి. రాజారావు, ఎం శేషావలం, ఎన్. శ్రీధరం, వి. వాసుదేవశాస్త్రి, కె. బాలసుందరరావు, ఎం బాలచంద్రరావు, సి. హెచ్ వి మాధవరావులు ఈ వందనార్పణలో ప్రసంగించారు.

శ్రీ ఎన్. టి. జ్ఞానప్రకాశం వందన సమర్పణ చేశారు.

రాష్ట్ర పి. ఎస్. పి. కార్యవర్గం సమావేశం

విజయవాడ ఏప్రిల్ 27— ఆంధ్రప్రదేశ్ ప్రజాపోరాటపార్టీ రాష్ట్ర కార్యవర్గం ఈనెల ఇటీవల రామగోపాల్ సత్రం వద్ద శ్రీ కె. జనార్దనరావు అధ్యక్షతన సమావేశమయింది.

ఈ క్రింది వారిని ఆహార సంఘంగా ఈ కార్యవర్గం నియమించింది:

శ్రీయుతులు కె. వెంకటేశ్వరరావు (కన్వీనర్) టి. నారయ్య, వి. సూర్యనారాయణమూర్తి, సి. హెచ్. అప్పారావురెడ్డి ఈ సంఘం రాష్ట్రంలోని ఆహార పరిస్థితి గురించి పరిశీలించి ఒక నెల రోజులలో కార్యవర్గానికి నివేదికను సమర్పిస్తుంది.

కోటగిరి సుబ్బారావుకుటుంబానికి కాంగ్రెసేతర జనసంఘాలకు సమావేశం విజ్ఞప్తి చేసింది.

మార్కాపురం తాలూకాలో పశువులకు వ్యాధులు

మార్కాపురం, ఏప్రిల్ 27— ఈ తాలూకాకు చెందిన వీరభద్రాపురం చాపలమడుగు, నాయుడుపాలెం గ్రామాలలో పశువులకు చీడ జబ్బు వచ్చి, పాడుడు వ్యాధులు ఉధృతంగా ప్రబలాయి.

వీరభద్రాపురంలో నాలుగు పశువులు, చాపలమడుగు, నాయుడుపాలెం గ్రామాలలో 20 పశువులు మరణించాయి. కర్నూలుజిల్లా పశు శాఖాధికారి వచ్చి తమ సిబ్బందితో తగు చర్యలు తీసుకొంటున్నారు.



"బందరు నోబుల్ కళాశాలకు ఆర్థిక సహాయం"

శ్రీ ఆనందరావు శామ్యూల్ విజ్ఞప్తి

మచిలీపట్నం, ఏప్రిల్ 27— మచిలీపట్నం నోబుల్ కళాశాల అండ్ హయ్యర్ సెకండరీ పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం సమావేశం 23వ తేదీ సాయంత్రం కళాశాల ఆవరణలో జరిగింది. ఈ సమావేశానికి కృష్ణాజిల్లా కలెక్టర్ పి. ఎ. శ్రీ ఎం. రామ్‌సింగ్ అధ్యక్షతవహించారు.

ఈ కళాశాల పూర్వ విద్యార్థులయిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి, శాసనసభ స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డిలు ఇటీవల జరిగిన ఎన్నికలలో వారి వారి పదవులకు తిరిగి ఎన్నికయినందుకు అభినందనలు తెలుపుతూ తీర్మానించారు. నోబుల్ కళాశాల అభివృద్ధికి శ్రీ రామ్‌సింగ్ చేసిన సేవలను కొనియాడుతూ మరొక తీర్మానంలో అభినందనలను తెలియచేశారు.

ప్రారంభంలో అతిథులకు శ్రీ టి. ఇ. ఎ. ప్రసాదరావు స్వాగతం చెప్పారు. నోబుల్ కళాశాల పునరుద్ధరణకై చేసిన కృషికి పూర్వ విద్యార్థులకు, శ్రేయోభిలాషులకు కళాశాల మేనేజింగ్ కమిటీ అధ్యక్షులు రివరెండ్ పాదరీ అనందరావు సామూల్ కృతజ్ఞతలు తెలియచేస్తూ పూర్వపు టొన్నత్యాన్ని పొందేందుగా కళాశాల ఆర్థిక సహాయం చేయవలసిందిగా వారికి విజ్ఞప్తి చేశారు. పాత నోబుల్ కళాశాల ప్రిన్సిపాల్స్, లెక్చరర్లకు శ్రీరామ్‌సింగ్ అభినందనలు తెలియజేశారు.

శ్రీ వి. రాజారావు, ఎం శేషావలం, ఎన్. శ్రీధరం, వి. వాసుదేవశాస్త్రి, కె. బాలసుందరరావు, ఎం బాలచంద్రరావు, సి. హెచ్ వి మాధవరావులు ఈ వందనార్పణలో ప్రసంగించారు.

శ్రీ ఎన్. టి. జ్ఞానప్రకాశం వందన సమర్పణ చేశారు.

బాపట్లలో శ్రీ పిల్లుట్ల హనుమంతరావు మృతి

బాపట్ల ఏప్రిల్ 27— ప్రసిద్ధ దేశభక్తులు సంఘ సేవకులు, న్యాయవాది అయిన శ్రీ పిల్లుట్ల హనుమంతరావు 17 వ తేదీన తమ 65వ ఏట మృతిచెందారు. శ్రీ హనుమంతరావు 1921 లో సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొని జైలుకెళ్లి అనుభవించారు. రాయలసీమ జిల్లాలలో ఆదివాసులకు గురించి పరిశీలించి ఒక నెల రోజులలో కార్యవర్గానికి నివేదికను సమర్పిస్తుంది.

కోటగిరి సుబ్బారావుకుటుంబానికి కాంగ్రెసేతర జనసంఘాలకు సమావేశం విజ్ఞప్తి చేసింది.

బెస్తవారపుపేట సమితికి కొత్త అధ్యక్షుని ఎన్నిక

మార్కాపురం, ఏప్రిల్ 27— మొన్న స్థానిక రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ ఎం. రాజగోపాల్ బెస్తవారపుపేట సమితి అధ్యక్షులుగా వున్న శ్రీ దప్పిడి వెంగయ్యను మార్కాపురం నియోజకవర్గం శాసనసభ్యునిగా ఎన్నికైనందున ఏర్పడిన ఖాళీకి ఎన్నిక జరిపారు.

శ్రీ ఎం. మూర్తిరెడ్డిని సమితి అధ్యక్షునిగా ఎన్నుకొన్నారు. శ్రీ మూర్తిరెడ్డి అంతకుముందు సమితి ఉపాధ్యక్షులు.

శ్రీవమైన పోటీ వుండరాదనుకొన్నందు స్థానానికి అసలు పోటీ లేకుండా ఏకగ్రీవ ఎన్నిక జరిగినది.

శ్రీ టి. జి. ఎల్. తిమ్మయ్యకు ఆదోనిలో సన్మానం

ఆదోని, ఏప్రిల్ 27— ఇటీవల జరిగిన ఎన్నికలలో శాసనసభ్యునిగా ఎన్నికయిన శ్రీ టి. జి. ఎల్. తిమ్మయ్యకు, కర్నూలు జిల్లా వాణిజ్య సంఘం ఇక్కడ ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సన్మానం జరిగింది.

అమ్మకం పన్ను, అదాయం పన్ను, అహార కల్తీ నిరోధక చట్టం మున్నగు వాటిని గురించి వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి ఈ సంఘం అధ్యక్షులు శ్రీ నాన్‌జిభాయ్ ప్రసంగించారు. వాణిజ్య సంఘం ప్రతినిధులతో కలసి ప్రభుత్వానికి ఈ విషయమై తెలియచేయవలసిందిగా శ్రీ తిమ్మయ్యను కోరారు. ఈ విషయంలో తన శక్తికొలది సాయం చెయ్యగలనని తిమ్మయ్య మాట ఇచ్చారు. శ్రీయుతులు టి. జి. వసంతగుప్త, హిందుమల్ షా మున్నగువారు ఈ సందర్భంలో ప్రసంగించారు.

"బ్రజలతో సాన్నిహిత్యం ఏర్పరచుకొనాలి"

స్వతంత్రపార్టీ కార్యకర్తలకు శ్రీ గాదిలింగన్నగౌడ్ విజ్ఞప్తి

ఆదోని, ఏప్రిల్ 27— కర్నూలు జిల్లా స్వతంత్రపార్టీ కార్యవర్గ సమావేశం పార్లమెంటు సభ్యులు శ్రీ ఐ. గాదిలింగన్నగౌడ్ అధ్యక్షతన జరిగింది.

లఘుపరిశ్రమలు, వాణిజ్య, సహకార శాసన సభ్యులు మరియు పార్టీ గ్రామీణ సభ్యుల స్థానంకై శ్రీ సి. హెచ్. శంకరయ్య, వై. ఎల్. రెడ్డి, మణిరెడ్డిలను కన్వీనర్లుగా నియమించి మూడు అడ్‌హాక్ కమిటీలను ఇక్కడ నియమించారు. పార్లమెంటు అభ్యర్థికి శాసనసభ అభ్యర్థుల ముగురి విజయానికి కారకులయిన ఓటర్లకు కృతజ్ఞతలను తెలియచేస్తూ ఈ సమావేశంలో తీర్మానించారు.

ప్రజల సమస్యల పరిష్కారానికై ప్రజలతో సాన్నిహిత్యాన్ని ఏర్పరచుకొనవలసిందిగా స్వతంత్ర పార్టీ కార్యకర్తలకు అధ్యక్షులు విజ్ఞప్తి చేశారు.

అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియచేస్తూ శ్రీ సి. హెచ్. శంకరయ్య ప్రవేశపెట్టిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

ప్రైవేటు వ్యాపారానికి చట్టాల వర్తింపు

నంద్యాలలో శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నంద్యాల, ఏప్రిల్ 27— పార్లమెంటరీ పార్టీకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య మొన్న స్థానిక జనరల్ మర్చంట్సు అసోసియేషన్ వారు ఇక్కడి బ్రాహ్మణ మందిరంలో సన్మానించారు. సభకు అధ్యక్షత వహించిన శ్రీ ఎ. నాగభూషణం శెట్టి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పరచిన చట్టాలు వ్యాపారులకు అనేక కష్టనష్టాలను కల్గిస్తున్నాయని, కర్మాగారాల యజమానులు తప్పులు చేసినవారు ఒకరైతే శిక్షలు మరొకరు అనుభవిస్తున్నారని. ఇటువంటి చట్టాలను మార్చి నిర్దోషులకు రక్షణ కల్పించవలసిందిగా ప్రభుత్వానికి సవరణలు చెయ్యవలెనని విజ్ఞప్తి చేశారు.

సభలో శ్రీయుతులు టి. వీరయ్య, సి. సుబ్రహ్మణ్యం వి. పి చెంగల రాయుడు కూడా వ్యాపారుల ఇబ్బందులను గురించి మాట్లాడారు.

శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య ప్రసంగిస్తూ—ఫుడ్ కార్పొరేషన్, కంట్రోలింగ్ సొసైటీలకు ప్రభుత్వం కల్పించిన చట్టాలను, తమ సభ్యులను ప్రయివేటు వ్యాపారులు కూడా కల్పిస్తే, తద్వారా వ్యాపారాలు నీతినడాయితీలతో జరగడమేకాక, ప్రజలకు చాలా మేలు కలగగలదని సూచించారు.

శ్రీ టి. వీరయ్య వందన సమర్పణం కావించారు.

సభలు - సమావేశాలు

శ్రీ రామస్వామి స్మారకసభ

విజయవాడ, ఏప్రిల్ 27— ఇక్కడి రామమోహన గ్రంథాలయం హాలులో 30వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు శ్రీ నార వెంకటేశ్వరరావు అధ్యక్షతన త్రివేణి సేవా స్వామి సంస్మరణ సభ జరుగుతుంది. శ్రీయుతులు డాక్టరు త్రివుర్నేని వెంకటేశ్వరరావు పురాణ పూర్వదానందం, జలసూత్రం దుక్కిపాటి రాజశర్మ, వేలగా వెంకటసుబ్బయ్య ప్రసంగిస్తారు. శ్రీ జె. వి. సుబ్బారావు "వేసిన రాజు"గా అభినయిస్తారు.

రామరాజభూషణ పరిషత్తు

భీమవరం, ఏప్రిల్ 27— ఇక్కడి శ్రీ రామరాజ భూషణ సాహిత్య పరిషత్తు ద్వితీయ వార్షికోత్సవం శ్రీ దిగుమర్తి సీతారామస్వామి అధ్యక్షతన 30 వ తేదీ సాయంత్రం జరుగుతుంది. శ్రీ తుమ్మల పల్లి సత్యనారాయణమూర్తి సభను ప్రారంభిస్తారు. పెక్కురుమంది ప్రముఖులు పాల్గొని మొన్న ఇక్కడ తీర్పు చెప్పారు.

బ్యాంకి ఉద్యోగుల సంఘం

కాకినాడ ఏప్రిల్ 27— ఆంధ్రప్రదేశ్ బ్యాంకి ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఎనిమిదవ వార్షిక మహాజనసభ వచ్చే నెల 13, 14 వ తేదీలలో ఇక్కడ జరుగుతుంది.

రాష్ట్రపరిశ్రామిక సంస్థలలో వ్యాపార పరీక్షలలో కృతార్థులయినవారు శిక్షణను పొందితూర్పుపాకిస్తాన్ కొత్తగా కొంతమంది కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ నియమం చెప్పిందాలని నిర్ణయించిందని అధికారయుతంగా తెలియజేయబడినట్లు నూరిపై వార్త.

కేరళకు మరొక 11 వేల టన్నుల బియ్యం

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 27— పశ్చిమ గోదావరిజిల్లా నుంచి కేరళ రాష్ట్రానికి 11 వేల టన్నుల వరకన్నం(బంగారుదీలు), హైదరాబాద్‌కు రెండు వేల టన్నులు సప్లయి చేయబడతాయని ధ్రువపరిచిన గోదావరి జిల్లా ఆహారధాన్యాల కొనుగోలు అధికారి ద్వారా తెలియవచ్చింది.

పశ్చిమ గోదావరిజిల్లాలో నెలకు 50 00 టన్నులు బియ్యం కావలసివుంది. ఎప్పుడూ అక్కుచ్చు. సన కృష్ణ కాటాలు. కిడిదిందా మున్నగునవి ఈ జిల్లాలో వాడతారు.

తమ్మునిపై హత్యచేసిన వ్యక్తికి మరణశిక్ష

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరువణగిరి, ఏప్రిల్ 27— మాదారం గ్రామానికి చెందిన శ్రీ రామ వెంకయ్య తన తమ్ముని గొంతు నులిమి చంపిన నేరానికి జిల్లా సెషన్ జడ్జి శ్రీ తారాచంద్ గుప్త అతనికి మరణశిక్ష విధిస్తూ మొన్న ఇక్కడ తీర్పు చెప్పారు.

ప్యానికొయ్యకు కథనం ప్రకారం గత సంవత్సరం సెప్టెంబర్ 19 వ తేదీన భూమి తగాదా వున్నందున ఈ హత్య జరిగినదని అంటున్నది.

సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీపుల్లారెడ్డి. డి.ఎస్.పి. శ్రీ శ్రీనివాసులు దర్యాప్తు జరిపారు.

కాకినాడ లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం

కాకినాడ ఏప్రిల్ 27— కాకినాడ లయన్స్‌క్లబ్ ఇక్కడ సమావేశమైంది. ఈ కింది వారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు

అధ్యక్షులు శ్రీ ఎస్. జోగారావు. ఉపాధ్యక్షులు డాక్టరు కె. రామచంద్రరావు, సంయుక్త కార్యదర్శి శ్రీ పి. ఎస్ శాస్త్రి, కోశాధికారి శ్రీ ఎ. సి. ఎస్ మూర్తి లయన్ టేమర్ శ్రీ డి. వి. ఎస్ రాజు, టైల్‌ట్విస్టర్ శ్రీ కె. హరి, డైరెక్టర్లు శ్రీయుతులు ఎస్ రామారావు, ఎస్. ఎస్ నారాయణమూర్తి ఎం. కృష్ణమోహనరావు డాక్టరు డి. ఎస్ అప్పారావు ఎం. సత్యనారాయణ. ఎల్. రంగారావు. పి వెంకటేశ్. ఎ సుబ్బారావు. సి హెచ్ శ్రీనివాస్ సి హెచ్ వి. శ్రీరాములు, హిమ్మత్‌మల్ జైన్.

కేరళలో సిమెంటు ఫ్యాక్టరీ వారి కోర్కెపై సంబంధంగా 50 ఎకరాల భూమి ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని తిరువాంకూరు దేవస్థానం బోర్డు అధ్యక్షులు శ్రీ బ్రహ్మానందన్ 24వ తేదీన ఎర్రాకులంలో విలేకరులతో పేర్కొన్నట్టు కొట్టాయం వార్త.

రూ 10 లకే రేడియో

బేటరీ సెల్సుతో ఎలా చేసే ట్రాన్సిస్టర్ పాకెట్ రేడియో. అన్ని భాగాలూ గ్యారంటీ



గల జపాన్ తయారీ. ప్రపంచంలో పాపులరుగా అన్ని ప్రదేశాలనుండి సంగీతం, వార్తలు వినవచ్చు. మా కొత్త పథకం ప్రకారం రూ. 10 లకే ఈ ట్రాన్సిస్టర్‌ను మీరు పొందవచ్చు. పాకింగ్, పోస్టేజి రూ. 2.00 అవుతుంది. తోలుకేసు ఉచితం. వి. పి. పి. కి రాయండి. నచ్చనట్లో సొమ్ము వాపస చేయబడును.

American Trading Agency
Durgiana (H-5) Amritsar

పల్లెలు:పట్టణాలు

కూచిపూడి : కృష్ణాజిల్లా మొవ్వ వంచాయతీ సమితి కూచిపూడి సెంటరులో ఎంగ్లమెన్ రిక్రియేషన్ క్లబ్బు సర్వసభ్య సమావేశం మొన్న డాక్టరు వెలిశోలు పేరేసీసు అధ్యక్షతనజరిగినది. సమావేశంలో శ్రీయుతులు నూతులపాటి వెంకటేశ్వరరావు, కోనేరు నరసింహారావు, లింగం నాగేశ్వరరావు ఎం.బచ్చిరెడ్డి పసెన్సు కేశవరావు ప్రభృతులు మాట్లాడారు. శ్రీ సత్యానందం వందన సమర్పణం కావించారు.

తేలప్రోలు : గన్నవరం తాలూకా తేలప్రోలులో రంగమ్మ పేరంటాలు ఉత్సవాలు అయిదు రోజులపాటు వైభవంగా జరిగాయి. రాత్రింబవళ్ళు విశ్రాంతిలేకుండా ప్రభ ఇరుప్రదేశాలకు వచ్చింది. పరిసర గ్రామాల రైతాంగం తమ ఎకరపు పొలాలకూడా రంగమ్మ పేరంటాలు దేవాలయంచుట్టూ ప్రదక్షిణాలు చేయించారు. గ్రామంలో సుమారు మైలు దూరంవరకు జనసమూహంతో తిరునాళ్ళ కళకళలాడినది

పెడసనగల్లు : మొవ్వ పంచాయతీ సమితి పెడసనగల్లులో ఇటీవల సాంఘిక సంక్షేమ విస్తరణాధికారి శ్రీవి. అర్థర్ పాల్ అధ్యక్షతన యువకులు సమావేశమై యువజన సంఘాన్ని స్థాపించుకొని దానికి "సర్దార్ పటేల్" యువజన సంఘమని నామకరణం చేశారు. దీనికి ఈ కింది కార్యనిర్వాహక వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొనారు: శ్రీ సూరపనేని రామమోహనరావు అధ్యక్షులు. శ్రీ లింగం మధుసూదనరావు ఉపాధ్యక్షులు. శ్రీ ఎస్. ఎం. నరసింహారావు కార్యదర్శి. శ్రీ ఎస్. రాధాకృష్ణమూర్తి సహాయ కార్యదర్శి.

నరసరావుపేట : తాలూకా గ్రంథాలయ సంఘం కార్యవర్గ సమావేశం మొన్న జరిగినది. సాధ్యమైనంత త్వరలో సంఘం మహాసభలు జరపడానికి, ఆ సందర్భంగా "నూనెపేరు ను ప్రచురించడానికి తీర్మానించారు. ఈ కార్యక్రమాన్ని కార్యదర్శి శ్రీ యన్నం వెంకట నరసిరెడ్డికి వప్పగించారు. సమావేశానికి శ్రీ ముత్తనపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.

మంతెన : గన్నవరం తాలూకా మంతెనలో శ్రీ నెక్కలపూడి రామకోటేశ్వరరావు ఆధ్వర్యాన శ్రీమద్విరాట్ పోతులూరి గోపాలమాంబ, వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణోత్సవాలు వైభవంగా మూడురోజులపాటు జరిగాయి. కంచర్లపాలెం "వీరబ్రహ్మం జీవిత చరిత్ర", "ఉద్యోగ జయాలు" నాటకాలను ప్రదర్శించారు. వేంపాడు భజన సమాజంవారి భజనలు జరిగాయి. పరిసర గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

తరిగొప్పుల : ఇక్కడకు సమీపాన గల ఇందులపలిలో అయిదు రోజులపాటు చెన్నకేశవస్వామి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. రాత్రిళ్ళు నాటకాలు, నృత్యాల ప్రదర్శనలు, హరికథలను ఏర్పాటుచేశారు. వేలాదిగా ప్రజలు ఉత్సవాలనుతిలకించారు.

తాడికొండ : ఇక్కడ మొన్న శ్రీ ముదిగొండ రామలింగశాస్త్రి అధ్యక్షతన శ్రీ కాశీనాథ నాగేశ్వర బంధువర్గంవారి ఆధ్వర్యంలో జరిగినది. శ్రీయుతులు బొప్పనపల్లి ప్రకాశరావుశర్మ, వంగల వెంకటరామశాస్త్రి పి. బాబయ్య, వంగల శ్రీరామావధాని జి. రంగారావు, నడూరి వెంకటస్వామిరాజు తుమ్మల సుబ్బారెడ్డి ప్రభృతులు మాట్లాడారు.

* * *

కంచికామకోటి పీఠాధిపతి శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీస్వామి మొన్న సాయంత్రం నానికి గాంధిపార్కులో జరిగిన భక్త సమావేశంలో ఉన్నారు. శ్రీజయేంద్ర సరస్వతీస్వామి కూడా వారి వెంట వచ్చారు. శ్రీ కలూరి వీరభద్రశాస్త్రి ప్రసంగించిన పిదప శ్రీయుతులు గోగినేని కనకయ్య, తుమ్మల సుబ్బారెడ్డి, పాంతివరావు సాంఘిక విజ్ఞాన సభ్యులను సమర్పించారు. శ్రీ ముదిగొండ రామలింగశాస్త్రి అయ్యవారు శ్లోకాలను పఠించారు. శ్రీ సోమ వెంకటేశ్వర్లు, శ్రీ మెజ్జు శివనారాయణస్వామికి కాషాయ వస్త్రాలు, 116 రూపాయలు సమర్పించారు. సర్పంచ్ శ్రీ మంచికలపూడి సుబ్బారావు శ్రీ జి. రంగారావు కార్యక్రమంలో సహకరించారు

రాజమండ్రి : మొన్న ఇక్కడి శ్రీ కాకి పుష్పావతి భవనంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర గోపాలకృష్ణయ్య చౌదరి అధ్యక్షతన రాజమండ్రిలో సంగీత, నాట్యకళాశాలను స్థాపించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ, పరిషత్తు పూర్వం ప్రచురించిన త్యాగయ్య కీర్తనలను పునర్ముద్రించడానికి విడుదల చేస్తూ తీర్మానం చేశారు. కార్యదర్శి శ్రీ కాంతిదేవగలు జగన్నాథ గోపాలరావు పరిషత్కార్య కలాపాలను తిరిగి చురుకుగా కొనసాగించడానికి తీసుకోవలసిన సత్వర చర్యలను వివరించారు. శ్రీ వాసా కృష్ణమూర్తి కుమారి ఎం. వి. మాణిక్యం వీణా కచేరీలను; శ్రీయుతులు కె. వి. బ్రహ్మానందం, మంచిరాజు సత్యనారాయణ, దంతులూరు వెంకటబలరాజు చల్లా కృష్ణమూర్తి శాస్త్రిలు గాత్రకచేరీలను శ్రీయుతులు మహేంద్రవాడ కాశేశ్వరరావు టి. ప్రకాశరావు, కొక్కొండ సుబ్రహ్మణ్యశర్మ వెలివల రామదాసు పిడేర్లు శ్రీయుతులు ధర్మాల వెంకటేశ్వరావు, వారణాశి యజ్ఞనారాయణ మృ

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు ప్రతిపక్షాల అభ్యర్థులు : నాయకుల సంయుక్త విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఏప్రిల్ 27—

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు జరుగనున్న ఎన్నికలలో తమ అభ్యర్థులు శ్రీ కోకా సుబ్బారావు, ప్రొఫెసర్ హబీబ్ అహ్మద్‌లకు ఓటు చేయవలసిందిగా పార్లమెంటులోని ఆరు ప్రతిపక్షాల నాయకులు సభ్యులకు విజ్ఞప్తిచేశారు.

ఎన్నికలలో ఓటు చేయడానికి అర్హతవున్న సభ్యులందరికీ ఉద్దేశించిన ఈ విజ్ఞప్తిపై శ్రీయుతులు ఎం. ఆర్. మసాని (స్వతంత్ర పార్టీ), ఎ.కె. గోపాలన్ (సిపిఎం), ఎస్. ఎన్. ద్వివేది (పి.ఎస్.పి), భూపేష్ గుప్తా (సిపిఐ), మధులిమాయే (ఎస్.ఎస్.పి), అటల్ బిహారీ వాజ్‌పాయ్ (జనసంఘం) సంతకాలు చేశారు.

పార్లమెంటరీ డి. ఎం. కె పార్టీ శ్రీ కోకా సుబ్బారావు, ప్రొఫెసర్ హబీబ్‌ల అభ్యర్థిత్వాలను బలపరచడానికి సుముఖంగా వున్నప్పటికీ ఈ సమయమై ఒక నిర్ణయం తీసుకొనడం దుర్లభం కాగా విజ్ఞప్తిపై సంతకం చేయలేదు. పార్లమెంటులో డి. ఎం. కె పక్షం నాయకుడు శ్రీ అంబజగన్ తెలియజేశారు.

పూర్తి పాఠం

ప్రతిపక్షాల నాయకులు సంతకాలు చేసిన విజ్ఞప్తి పత్రాల పూర్తి పాఠాన్ని ఈ దిగువ పొందుపరుస్తున్నాం.

"రాష్ట్రపతి పదవికి భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు అభ్యర్థిత్వాన్ని తొలుత ప్రతిపాదించిన ప్రతిపక్షాల తరఫున మేము శ్రీ కోకా సుబ్బారావుకు ఓటు చేయవలసిందిగా సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము.

ఇటీవల జనరల్ ఎన్నికల ఫలితాలు మార్పుచెందిన రాజకీయ వాతావరణానికి అనుగుణంగా ఈ ఎన్నికలను కూడా అదే దృక్పథంతో వీక్షించి కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినందున పరిస్థితి సమస్యలు తత్ఫలితమైనవి.

"మొట్టమొదటగా రాజ్యాంగంలో పేర్కొనిన రీతిగా ఫెడరల్ వ్యవస్థ సాధారణరీతిలో పని చేయగలదని ఒకవైపు ఆశించినప్పటికీ, రాజ్యాంగాన్ని వాస్తవంగా పరిరక్షించే వ్యక్తిగా రాష్ట్రపతి వుండాలని సిద్ధాంతీకరించి విధంగా మార్పులు రావడానికి అవకాశమున్నది.

"లోకసభ కూడా అధికార పక్షమైన కాంగ్రెసుకు కొద్ది మెజారిటీ మాత్రమే వున్నది.

ఇటీవల కొన్ని రాష్ట్రాలలో సంభవించిన విధంగా కేంద్రంలో కూడా రాజకీయ సంక్షోభం సంభవించే అవకాశమున్నది. రానున్న నెలలో ఈ మేరకు కొన్ని పరిణామాలు సంభవించడానికి కూడా అవకాశం లేకపోలేదు. రాజ్యాంగంలో ఇటీవల సంభవించిన పరిణామాలు కూడా కేంద్రంలో రాష్ట్రపతికి అవకాశమున్నది. రాష్ట్రపతిగా పుట్టే వ్యక్తి సమయస్ఫూర్తి విచక్షణాపాటవాలపై ఇటీవంటి పరిస్థితులకు ఏ స్థాయిలో ఆధారపడి వున్నది.

"ఇట్టి పరిస్థితులలో రాష్ట్రపతి పదవిలో వుండేవ్యక్తి పార్టీలకు అతీతంగా వుండాలి. అంతేకాకుండా ఏ పార్టీతోనూ సంబంధం లేని వ్యక్తిగా వుండాలి. అందులో విజ్ఞానాలను కూడా కలవంగా దరించిన మీదట మేము రాష్ట్రపతి పదవికి అభ్యర్థిగా శ్రీ కోకా సుబ్బారావును ఎన్నిక చేయగోరడం జరిగింది.

"శ్రీ కోకా సుబ్బారావు ఇటీవలకు భారత ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. అంతేకాకుండా కాంగ్రెసుపార్టీ ప్రతిపాదించిన అభ్యర్థికంటే రాష్ట్రపతి పదవికి శ్రీ కోకా సుబ్బారావు అన్ని విధాలా అర్హులు. సుబ్బారావుకు ఏ పార్టీతో సంబంధం లేదు. అత్యున్నతమైన రాష్ట్రపతి పదవికి కావలసిన న్యాయ పదవిలో ఉన్నతవారై ఖరీ, సమయస్ఫూర్తి అయనలో మూర్తీభవించి వున్నాయి.

"కాబట్టి మేము సమైక్యంగా చేసిన ఈ విజ్ఞప్తి [illegible] పూర్తితో [illegible] మేము హర్షిస్తున్నాము. మే నెల ఆరవతేదీ శనివారంనాడు జరిగే ఎన్నికలో రాష్ట్రపతి పదవికి కోకా సుబ్బారావుకు, ఉపరాష్ట్రపతి పదవికి ప్రొఫెసర్ హబీబ్‌కు ఓటు చేయవలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నాము."

"జాకిర్ హుస్సేన్ గెలుపు తథ్యం"

శ్రీ జయప్రకాశ్ జోస్యం

హైదరాబాద్ ఏప్రిల్ 2 రాష్ట్రపతి పదవికి జరుగుతున్న పోటీలో డాక్టర్ జాకిర్ హుస్సేన్ గెలుపొందడం తథ్యం అని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ జోస్యం చెప్పారు.

తన ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా నడుచుకొనే "రబ్బర్ స్టాంప్"గా వుంటారనే ఉద్దేశ్యంతో డాక్టర్ జాకిర్ హుసేన్ పేరును ప్రధాన మంత్రి ప్రతిపాదించారని ఆరోపణను శ్రీ జయప్రకాశ్ ఖండించారు. ఎనిమిది రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు వున్నాయని, ఈ ఎన్నికలో రాష్ట్రపతి "రబ్బర్ స్టాంప్"గా వుండడం అసాధ్యమని అభిప్రాయపడ్డారు.

మహదేవ్‌సింగ్ ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 27— రాష్ట్రపతి పదవికి జరుగుతున్న పోటీలో శ్రీ జాకిర్ హుసేన్‌ను బలపరచవలసిందిగా శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విజ్ఞప్తి చేయడం "అనుచితం" అని ప్రజాస్వామ్యవాది నాయకుడు శ్రీ ఎస్. మహదేవ్‌సింగ్ ప్రకటించారు.

రాష్ట్రపతి పదవికి పోటీచేస్తున్నని ప్రతిపక్షాలు కోరిన శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఈ విషయంలో జోక్యం కల్పించుకోకుండా వుంటే బాగుండేదని అన్నారు.

అనేక రాష్ట్రాలలో కాంగ్రెసు ఓడిపోవడం, లోకసభలో కాంగ్రెసు మెజారిటీ దాదాపు తక్కువగా వుండడంతో కొత్త రాజకీయ వాతావరణం ఏర్పడిందని, శ్రీ జాకిర్ హుసేన్ ఎంతో నిష్పక్షపాతంగా వున్నప్పటికీ, కాంగ్రెసుతో వున్న చిరకాల సంబంధంవల్ల ఏదైనా రాజకీయ సంక్షోభం ఏర్పడినప్పుడు శ్రీ జాకిర్ హుసేన్ కాంగ్రెసు అనుకూల వైఖరిని అవలంబించే ప్రమాదంవున్నదని శ్రీ సింగ్ తన వక్తవ్యంలో వివరించారు.

క్రీడాభిరామం

ఆంధ్రకు చెందిన యూసఫ్ ఖాన్‌కు అర్జున అవార్డు

పంగ్గురు మహిళలతో సహా 14 మంది ప్రముఖ క్రీడాకారులకు కూడా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27—

విద్యా మంత్రిత్వ శాఖ 1966 సంవత్సరానికి 14 మంది ప్రముఖ క్రీడాకారులకు అర్జున అవార్డులను బహూకరించింది. ఈ అవార్డులు పొందినవారిలో ఆంధ్రకు చెందిన యూసఫ్‌ఖాన్ కూడా వున్నారు.

ఆలిండియా స్పోర్ట్స్ కౌన్సిల్ ఈ అవార్డు గ్రహీతల పేర్లను విడుదల చేసింది.

జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడా నైపుణ్యం ప్రదర్శించిన క్రీడాకారులకు అవార్డులు ప్రదానం చేయడం 1961 లో ప్రారంభించారు.

ఈ సంవత్సరం అవార్డులు పొందిన వారిలో ముగ్గురు మహిళలూ వున్నారు.

వీరు కుమారి కమలా పుజారా (రాజస్థాని), కుమారి ఉషా పురుషోత్తం (హాకీ క్రీడ), ఉషా ముందర్‌రాజ్ (పెజంటి చెస్సీ, మైసూరు).

1966 సంవత్సరానికి అవార్డులు పొందినవారు:

క్రికెట్: బి. ఎస్ చంద్రశేఖర్, అజిత్ సింగ్.

క్రికెట్: వి దూరాస్వామి.

ఫుట్‌బాల్: యూసఫ్‌ఖాన్, హాకీ: (పురుషులు) ఎ. కె. పీటర్, గుర్బక్స్‌సింగ్, (మహిళలు) సుర్జీతావు లాన్‌టెన్నిస్: జయదీప్ ముఖర్జీ, అతి రిమాదత్తా, టేబుల్ టెన్నిస్: ఉషా ముందర్‌రాజ్, వెయిట్ లిఫ్టింగ్: మోహన్‌లాల్‌ఘోష్, కుస్తీ: భీష్మసింగ్, బాక్సింగ్: హవాసింగ్, గాల్ఫ్: ఎం. జి పేథి.

వ్యాంకాక్‌లో జరిగిన ఆసియా పోటీలలో అజ్మీర్‌సింగ్ ఒక స్వర్ణపతకంతో సహా రెండు పతకాలు సాధించాడు.

ఆంధ్రప్రదేశ్ పోలీసుకు చెందిన యూసఫ్‌ఖాన్ అనేకమార్లు మన దేశం తరఫున ఫుట్‌బాల్ జట్టులో సిక్కు పోటీలలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ జట్టు ప్రతి సంవత్సరం విజేతలు కావడానికి అతడే ప్రధాన కార్యకర్త అని చెప్పవచ్చు.

ఇటీవల వెస్ట్ ఇండీస్ జట్టు ఇండియాలో పర్యటించిన సందర్భంలో ఇండియా రికార్డు గెలుపు సాధించలేకపోయినప్పటికీ జట్టు వైస్ కెప్టెన్‌చే దూ అప్రతిహత ప్రతిభను ప్రదర్శించారు.

మొత్తంమీద ఈ అవార్డులు పొందిన వారు అందరూ ఆటలలో అగ్రగణ్యులే.

విజయవాడలో రైల్వే ఆటల టోర్నమెంటు ప్రారంభం

విజయవాడ, ఏప్రిల్ 27— ప్రథమ దక్షిణ మధ్య రైల్వే ఇనిస్టిట్యూట్ పోటీలు ఇక్కడ ప్రారంభమయ్యాయి. విజయవాడ డివిజన్‌కు చెందిన డివిజనల్ పరసనల్ అధికారి శ్రీ టి. వెంకటేశ్వరరావు పోటీలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ పోటీలు మూడు రోజులపాటు జరుగుతాయి.

నిన్న క్యారమ్స్ మాత్రమే ప్రారంభమయ్యాయి. మిగిలిన ఆటలను నేడు ప్రారంభిస్తారు.

వాలీబాల్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, టేబుల్ మొదలగు పోటీలు కూడా జరుగుతాయి. ఆంధ్రప్రదేశ్, బెంగాల్, విజయవాడ, మైసూరు మహారాష్ట్ర, ఒరిస్సా నుంచి ఆటగాళ్లు ఈ పోటీలలో పాల్గొంటున్నారు.

నిన్న జరిగిన క్యారమ్స్ మొదటి రౌండ్ ఆటలలో సి.హెచ్. ఆదినారాయణ డి. పి పై 29.22, 23-29, 29 27 స్కోరుతో గెలిచారు. పి రిద్దరు స్థానిక ఆటగాళ్లే.

ఇతర ఫలితాలు:

పురుషుల సింగిల్స్: (మొదటి రౌండ్) టి. సుబ్బారావయ్య 29-25, 29-0తో ఎం. జి లారావును ఓడించారు.

విజయవాడ- గూడూరు సెక్షన్‌లో కడవకుదురు వద్ద మంగళవారం రాత్రి పట్టాలు తప్పిన గూడ్సు పెట్టెలు

పతనదార్ల కోర్కెలు

కరీంనగర్ జిల్లాపరిషత్తు అధ్యక్షుని మద్దతు

కరీంనగర్, ఏప్రిల్ 27 తెలంగాణా పతన్ లిక్కోర్ల పట్టణం పెద్దపల్లిలో ప్రకటి చేయనున్నదిగా రాష్ట్ర ప్రభుత్వానికి కరీంనగర్ జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ డి. హనుమంతరావు విజ్ఞప్తి చేశారు.

పతనదార్లు ఇటీవల ఇక్కడి ఏర్పాటు చేసిన ఒకసభలో మాట్లాడుతూ, గ్రామాధికారుల కోర్కెలను తాను బలపరుస్తానని, వారికి ఇస్తానని శ్రీ ఎస్. హనుమంతరావు హామీ ఇచ్చారు.

వ్యవసాయదారుల శ్రీ కె. వి. నరసింగరావు మాట్లాడుతూ, తమ కోర్కెలను సాధించుకోవడానికి గ్రామాధికారులు ఐక్యతతో మెలగాలని చెప్పారు.

ఏప్రిల్ 11 నుంచి పతన్‌దారులు సాగిస్తున్న సహాయ నిరాకరణోద్యమం విజయవంతంగా ఈ సమావేశం ఏర్పాటుచేయబడింది.

సర్వోన్నత న్యాయస్థానం, గ్రిఫిత్‌లను జరిమానా

కింగ్‌స్టన్ ఏప్రిల్ 27.ఇటీవలఇండియా, సింహళ దేశాలలో పర్యటించిన వెస్ట్‌ఇండీస్ క్రికెట్ టెస్ట్ ఆటగాళ్లు రోహన్ కన్హాయి, హార్ల్‌గ్రిఫిత్‌లను అదేశాలపర్యటనసందర్భంలో కలుపుకొని ప్రవర్తించిన కారణంగా జరిమానా విధించినట్లు తెలుస్తున్నది.

హార్ల్ బౌలర్ గ్రిఫిత్. బ్యాట్స్‌మన్ కన్హాయిలకు 25 పౌనుల జరిమానా విధించినట్లు క్రికెట్ వర్గాలవారు తెలియజేశారు. న్యూటన్ సందర్భంగా ఇచ్చే వారి బోనస్ నుంచి ఈ సొమ్మును మినహాయించారు.

కన్హాయి సెలక్షన్ కమిటీ నుంచి కూడా బహిష్కరించారు.

జమైకా క్రికెట్ కంట్రోల్ బోర్డు అధ్యక్షుడు నీల్ మార్లీ ఈ వార్తను ధృవీకరించడంగాని, ఖండించడంగాని చేయలేదు.

గత జనవరిలో సింహళంలో పర్యటించిన వెస్ట్ ఇండీస్ ఆటగాండ్రు ప్రవర్తనను గురించి అధికారపూర్వకంగానూ, అనధికారపూర్వకంగానూ తాము ఎటువంటి ఫిర్యాదు చేయలేదని సింహళం క్రికెట్ బోర్డు అధ్యక్షులు తెలియజేసినట్లు రాయిటర్ విలేకరి తెలియజేస్తున్నారు.

రిటైంచ్ చేసిన వారికి ఇతర ఉద్యోగాల కల్పన

రాష్ట్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్ ఏప్రిల్ 27—

రిటైంచ్ చేసిన ఉద్యోగులకు ఇతర ఉద్యోగాలను కల్పించేంతవరకు కొత్తవారిని ఉద్యోగాలలో నియమించడం జరగదని రాష్ట్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ కె. బి. లాల్ నిన్న ఇక్కడ హామీ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, వైద్యశాఖల ఉద్యోగుల యూనియన్ వార్షికోత్సవాన్ని గత రాత్రి ఇక్కడ ప్రారంభిస్తూ శ్రీ కె. బి. లాల్ పై విధంగా హామీ ఇచ్చారు.

రిటైంచ్ చేసిన ఉద్యోగులలో "స్కిల్డ్" "సెమిస్కిల్డ్, అన్‌స్కిల్డ్" ఉద్యోగులకు వేరు వేరు అవకాశాలను జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ తయారుచేస్తుందని ఆయన తెలిపారు.

సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ జి. వెంకటస్వామి వార్షికోత్సవానికి అధ్యక్షత వహించారు.

సెక్రటరీ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎం. జాన్, శ్రీ జి. నారాయణ రెడ్డి సందర్భంగా మాట్లాడారు.

విపణివీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, ఏప్రిల్ 27

కిలో 1 కిలోగ్రాము	355.-
10 గ్రాములు	3 6

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	390.0
పాలంకొత్తలో	370.00
అమలాపురంలో	350.00

ధాన్యం

అక్కులు	31.
వంపిడ్లు	37.13

బియ్యం

అక్కులు	65.32
వెంపిడ్లు	73.02

అపరాలు

కందులు	102.00
మినుములు	151.00
పెసలు	128.00
శనగలు	145.00
వేరుశనక్కాయ	184.13
వేరుశనగ తప్పు	203 7.
వేరుశనగ నూనె	434.9.

మద్రాసు మార్కెట్ (ఓపెనింగ్)

మద్రాసు, ఏప్రిల్ 27

వేరుశనగ నూనె	424.00
వేరుశనగ పిండి	45.50
వేరుశనగపప్పు	154.00
ఆముదం నూనె	320.0

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, ఏప్రిల్ 27

శ్రీ కె. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. ఫోన్ నెం 43969)

[ధరలు 100 కి. జి. లకు]

ఎనుము	146.00 150.0
కందులు	102.00 144.00
ఎర్ర కందులు చిన్నవి	102.00 105.00
పెసలు	135.00 142.00
మినుములు	158.00 168.00
శనగలు	146.00 147.00
ఉలవలు	58.00 62.00
బెల్లం	115.00 130.00
మిర్చి	335.00 300.00
ఎండుమిర్చి	235.00 300.00
ఉప్పు రాళ్లు	14.00 20.00
గోధుమలు	125.00 140.00
ఎర్ర గోధుమలు	120.00 121.00
మక్కా గోధుమలు	120.00 122.00
కుసుమలు	108.00 110.00





మా అహమదాబాద్ బ్రాంచ్

ఈ రోజున

మణిలాల్ మేన్షన్స్ యందు

కిరుసబడును

"షేకింగ్ మినరెట్స్"
అహమదాబాద్

ANDHRA BANK LTD.

మీ యొక్క అదరాభిమానాలను
అపేక్షిస్తున్నాము

ది ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్,

రిజిస్టర్డ్ ఆఫీసు: మచిలీపట్నం — సెంట్రల్ ఆఫీసు: హైదరాబాద్
వై. యస్. దత్ చైర్మన్ టి. ఆర్. భగవత్ జనరల్ మేనేజర్

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor: Narla Venkateswara Rao